పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 9. సూరె తౌబా పరిచయం

వ్యాఖ్యానకర్తలు దీనికి అనేక రకాల పేర్లు పెట్టారు. వీటిలో రెండు మాత్రమే ప్రాముఖ్యత పొందాయి. ఒకటి తౌబహ్. ఎందుకంటే ఇందులో కొందరు విశ్వాసుల తౌబహ్ గురించి ప్రస్తావించబడింది. రెండవది బరాఅత్. ఎందుకంటే ఇందులో అవిశ్వాసులతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయబడ్డాయి. ఖుర్ఆన్‌లో ఈ ఒక్క సూరా ప్రారంభంలో మాత్రమే 'బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్' అని వ్రాయబడి లేదు. దీనికృూడా అనేక కారణాలు వ్యాఖ్యానకర్తలు వ్యక్తపరిచారు.

కాని నిజం చెప్పాలంటే సూరె అన్ఫాల్, సూరె తౌబహ్‌లు ఒకేవిధంగా ఉన్నాయి. ఈ సూరా సూరె అన్ఫాల్ తతిమ్మా భాగంలా ఉంది. అందువల్లే ప్రవక్త (స) దీని ప్రారంభంలో 'బిస్మిల్లాహ్'ని పేర్కొనలేదు. ప్రవక్తను అనుసరిస్తూ సహాబాలు కూడా దీని ప్రారంభంలో బిస్మిల్లాహ్ వ్రాయలేదు. ఇదిపెద్ద సూరాల్లో ఏడవది. ఒకవేళ ఎవరైనా సూరె తౌబహ్ నుండే పఠనం ప్రారంభిస్తే, 'బిస్మిల్లాహ్' పఠించవచ్చును. (అహ్సనుల్ బయాన్)

సూరె అన్ఫాల్, సూరె తౌబహ్‌లలో యుద్ధ ప్రస్తావన ఉంది. రెండు సూరాల లక్ష్యాలు వేరుగా ఉన్నాయి. అందువల్లే రెంటికీ వేరుగా పేర్లు పెట్టడం జరిగింది. సూరె అన్ఫాల్‌లో ముస్లిములను అవిశ్వాసులకు వ్యతిరేకంగా ఏకం కావాలని, తమ నాయకుని ఆజ్ఞాపాలన చేయాలని ఆదేశించబడింది. సూరె తౌబహ్‌లో అవిశ్వాసాన్ని, విగ్రహారాధనను వీడకపోతే మాతో యుద్ధం తప్పదని అవిశ్వాసులను హెచ్చరించడం జరిగింది.

సహాబాలు ముందు సర్వసన్నాహాలు చేసుకొని తర్వాత యుద్ధం చేసారు. అందువల్లే వారు విజయం పొందారు. ఈనాడు ముస్లిములు శత్రువులతో యుద్ధం చేస్తున్నారు. ప్రతిచోట ఓటమిని చవిచూస్తున్నారు. ఎందుకంటే వారు యుద్ధ సన్నాహాలు చేయటం లేదు. యుద్ధ సన్నాహాలు అంటే ముస్లిములంతా ఏకమవ్వాలి. సంఘటితంగా ఉండాలి. ఒకే నాయకుని ఆధ్వర్యంలో తమ సర్వస్వాన్ని ధారపోసే భావాలతో ధర్మ సంస్థాపన కొరకు పోరాడాలి. అప్పుడు దైవ సహాయం వల్ల విజయం పొందుతారు.

ఇస్లామీయ ప్రభుత్వం కొరకు ప్రకటన :

అరబ్ రాజ్య వ్యవస్థ, యంత్రాంగం అంతా ముస్లిముల చేతుల్లోకి వచ్చిన తర్వాతనే సూరె తౌబహ్ అవతరించింది. ఇస్లామీయ ప్రభుత్వం తప్పనిసరి అయింది. దీనివల్ల అరబ్బు భూభాగాన్ని శాంతి నిలయంగా మార్చే ప్రయత్నం ఫలిస్తుంది. ఈ సూరాలో ఇస్లామీయ ప్రభుత్వం గురించి ప్రకటించటం జరిగింది. దీని ముఖ్యాంశాలు ఇవి :

1. అరబ్ నుండి విగ్రహారాధనను పూర్తిగా నిర్మూలించాలి. ఇస్లాం కేంద్ర స్థానం చెడులన్నిటి నుండి

https://teluguislam.net/quran/

పరిశుద్ధం కావాలి. స్వదేశంలో ఎలాంటి ఉపద్రవాలు తలెత్తకుండా ఉండాలి.

2. కాబతుల్లాహ్ నిర్వహణా బాధ్యతలను ముస్లిములు చేపట్టాలి. దాని సరిహద్దుల వరకు ఉన్న విగ్రహారాధన అజ్ఞాన కాలపు మూఢాచారాలను నిర్మూలించాలి.

3. అరబ్బు సంస్కృతి, సామాజిక జీవితం నుండి అజ్ఞానకాలపు జ్ఞాపకాలను, చిహ్నాలను మటుమాయం చేయాలి.

4. అరేబియాలో ఇస్లాం పూర్తిగా వ్యాపించిన తర్వాత అరబ్ వెలుపలి ప్రాంతాలలో ఇస్లాంని వ్యాపింపచేయాలి. ఇప్పటి వరకు కపటుల పట్ల సడలింపుల వైఖరి అవలంబించబడింది. కాని ఇప్పుడు ఇస్లామీయ ప్రభుత్వం పటిష్ఠంగా తయారైంది. అతి సులువుగా తమ శత్రువులను ఎదుర్కొనే శక్తి కలిగి ఉంది. అందువల్ల ఇప్పుడు కపటుల పట్ల, విగ్రహారాధకుల పట్ల కఠినంగా వ్యవహరించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

అందువల్లే ప్రవక్త (స) తబూక్ యుద్ధ సమయంలో ఒక కపటాచారి సువైలమ్ ఇంటికి నిప్పంటించమని ఆదేశించడం జరిగింది. అక్కడ కపటులు ముస్లిములను యుద్ధంలో పాల్గొనకుండా చేయాలని కుట్రలు పన్నుతుండేవారు. ప్రవక్త (స) తబూక్ యుద్ధానంతరం తిరిగి వచ్చి మస్జిదె జిరార్‌ని కూల్చివేయాలని ఆదేశించారు.

ఇప్పుడు ఇస్లామ్ అరబ్‌లోనే కాక ఇతర ప్రాంతాలకు వ్యాపించింది. ఒంటరిగా ముస్లిమేతరులందరితో పోరాడే సమయం ఆసన్నమయింది. ఈ సమయంలో అల్ప విశ్వాసము చాలా ప్రమాదకరంగా తయారైంది. ఎవరు తబూక్ యుద్ధంలో పాల్గొనకుండా, అలసత్వాన్ని, పిరికితనాన్ని ప్రదర్శించారో వారి పట్ల కఠినంగా ప్రవర్తించడం జరిగింది. విశ్వాసులు, సత్యవంతులలో లక్ష్యసాధన, ధైర్యసాహసాలు సన్నగిల్లకుండా, స్థిరంగా ఉండేందుకు ఇది దోహదపడుతుంది.

https://teluguislam.net/quran/

## 9. తౌబా

**ఆయత్‌లు : 129** **అవతరణ : మదీనాలో**

(1) అల్లాహ్‌ తరఫు నుండి, ఆయన ప్రవక్త తరఫు నుండి ముష్రిక్కులతో ఒప్పందం కుదుర్చుకున్న మీకు విముక్తి ప్రకటించబడుతుంది. (2) కనుక (ఓ ముష్రిక్కులారా!) మీరు దేశంలో నాలుగు నెలలు స్వేచ్ఛగా తిరగండి. మీరు అల్లాహ్‌ను అశక్తుణ్ణి చేయలేరని తెలుసుకోండి. ఇంకా అల్లాహ్‌ సత్య తిరస్కారులను తప్పకుండా అవమానంపాలు చేస్తాడు.

(3) గొప్ప హజ్‌ రోజున సమస్త ప్రజలకు అల్లాహ్‌ తరఫు నుండి, ఆయన ప్రవక్త తరఫు నుండీ చెయ్యబడే బహిరంగ ప్రకటన ఏమిటంటే, నిస్సందేహంగా అల్లాహ్‌ విగ్రహారాధకులకు బాధ్యుడు కాడు. ఇంకా ఆయన ప్రవక్త కూడా. ఒకవేళ మీరు పశ్చాత్తాపపడితే అది మీకే మేలు. ఒకవేళ విముఖులైతే మీరు అల్లాహ్‌ను అశక్తుణ్ణి చేయలేరని తెలుసుకోండి. ప్రవక్తా! అవిశ్వాసులకు కఠిన శిక్ష గురించిన శుభవార్త వినిపించు.

(4) మీరు ఒప్పందం కుదుర్చుకున్న అవిశ్వాసులు తప్ప. ఎందుకంటే వారు తమ ఒప్పందం విషయంలో ఎలాంటి కొరతా చేయలేదు. మీకు వ్యతిరేకంగా వారు ఎవరికీ సహాయం చేయలేదు. అటువంటి వారితో మీరు ఒప్పందాన్ని గడువు వరకు పాటించండి. నిస్సందేహంగా అల్లాహ్‌ దైవభీతి గలవారినే ప్రేమిస్తాడు. (5) కనుక నిషిద్ధ మాసాలు గడిచిన తర్వాత ముష్రిక్కులను చంపివేయండి. ఎక్కడ కనిపిస్తే అక్కడ వారిని పట్టుకోండి, చుట్టుముట్టండి. మాటువేసి వారి కొరకు పొంచి కూర్చోండి. ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్‌ చెల్లిస్తే వారిని విడిచిపెట్టండి. నిస్సందేహంగా అల్లాహ్‌ మన్నించేవాడూ, కరుణించేవాడూను.

آيَاتُهَا 129 — 9 سُورَةُ التَّوْبَةِ مَدَنِيَّةٌ — رُكُوعَاتُهَا 16

بَرَآءَةٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖٓ اِلَى الَّذِيْنَ عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ ؕ﴿1﴾

فَسِيْحُوْا فِى الْاَرْضِ اَرْبَعَةَ اَشْهُرٍ وَّاعْلَمُوْٓا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ۙ وَاَنَّ اللّٰهَ مُخْزِى الْكٰفِرِيْنَ ﴿2﴾

وَاَذَانٌ مِّنَ اللّٰهِ وَرَسُوْلِهٖٓ اِلَى النَّاسِ يَوْمَ الْحَجِّ الْاَكْبَرِ اَنَّ اللّٰهَ بَرِىْٓءٌ مِّنَ الْمُشْرِكِيْنَ ۙ وَرَسُوْلُهٗ ؕ فَاِنْ تُبْتُمْ فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَاِنْ تَوَلَّيْتُمْ فَاعْلَمُوْٓا اَنَّكُمْ غَيْرُ مُعْجِزِى اللّٰهِ ؕ وَبَشِّرِ الَّذِيْنَ كَفَرُوْا بِعَذَابٍ اَلِيْمٍ ۙ﴿3﴾

اِلَّا الَّذِيْنَ عٰهَدْتُّمْ مِّنَ الْمُشْرِكِيْنَ ثُمَّ لَمْ يَنْقُصُوْكُمْ شَيْـًٔا وَّلَمْ يُظَاهِرُوْا عَلَيْكُمْ اَحَدًا فَاَتِمُّوْٓا اِلَيْهِمْ عَهْدَهُمْ اِلٰى مُدَّتِهِمْ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ﴿4﴾

فَاِذَا انْسَلَخَ الْاَشْهُرُ الْحُرُمُ فَاقْتُلُوا الْمُشْرِكِيْنَ حَيْثُ وَجَدْتُّمُوْهُمْ وَخُذُوْهُمْ وَاحْصُرُوْهُمْ وَاقْعُدُوْا لَهُمْ كُلَّ مَرْصَدٍ ۚ فَاِنْ تَابُوْا وَاَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ فَخَلُّوْا سَبِيْلَهُمْ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿5﴾

(6) ఒకవేళ అవిశ్వాసులలో ఎవరైనా శరణుగోరి మీ వద్దకు రాదలిస్తే అతనికి శరణు ఇవ్వండి. అతడు అల్లాహ్ గ్రంథాన్ని వినేవరకు. తరువాత అతన్ని అతని సురక్షిత ప్రాంతం వరకు చేర్చండి. ఇదంతా ఎందుకంటే వారు అజ్ఞానులు గనుక.

وَإِنْ أَحَدٌ مِّنَ الْمُشْرِكِينَ اسْتَجَارَكَ فَأَجِرْهُ
حَتَّىٰ يَسْمَعَ كَلَامَ اللَّهِ ثُمَّ أَبْلِغْهُ مَأْمَنَهُ ۚ ذَٰلِكَ
بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْلَمُونَ ﴿6﴾ ع 1 6 7

(7) అల్లాహ్ వద్ద, ఆయన ప్రవక్త వద్ద విగ్రహారాధకులతో ఒప్పందం అనేది ఎలా సాధ్యం? అయితే మీరు "మస్జిదె హరామ్" వద్ద సంధి కుదుర్చుకున్న వారితో తప్ప. వారు మీతో మంచిగా ప్రవర్తించినంత వరకు మీరూ వారితో మంచిగా ప్రవర్తించండి. నిస్సందేహంగా అల్లాహ్ దైవభీతిగలవారిని ప్రేమిస్తాడు.

كَيْفَ يَكُونُ لِلْمُشْرِكِينَ عَهْدٌ عِندَ اللَّهِ وَعِندَ
رَسُولِهِ إِلَّا الَّذِينَ عَاهَدتُّمْ عِندَ الْمَسْجِدِ
الْحَرَامِ ۖ فَمَا اسْتَقَامُوا لَكُمْ فَاسْتَقِيمُوا
لَهُمْ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَّقِينَ ﴿7﴾

(8) కాని ఇతర ముష్రికులతో ఏ ఒడంబడిక అయినా ఎలా సాధ్యం? మీపై ప్రాబల్యం ఉంటే మీ విషయంలో బంధుత్వాన్ని లెక్క చేయరు. ఏ ఒప్పందాన్నీ ఖాతరు చెయ్యరు. వారు నోటి మాటలతో మిమ్మల్ని సమాధానపర్చటానికి ప్రయత్నిస్తారు. కాని వారి మనసులు మాత్రం తిరస్కరిస్తున్నాయి. వారిలో చాలామంది అవిధేయులు.

كَيْفَ وَإِن يَظْهَرُوا عَلَيْكُمْ لَا يَرْقُبُوا فِيكُمْ
إِلًّا وَلَا ذِمَّةً ۚ يُرْضُونَكُم بِأَفْوَاهِهِمْ وَتَأْبَىٰ
قُلُوبُهُمْ وَأَكْثَرُهُمْ فَاسِقُونَ ﴿8﴾

(9) వారు అల్లాహ్ వాక్యాలను అల్పధరకు విక్రయించారు. ఇంకా అల్లాహ్ మార్గంలో అవరోధాలు కల్పిస్తున్నారు. వారు చేస్తున్నవన్నీ ఘోరాలే.

اشْتَرَوْا بِآيَاتِ اللَّهِ ثَمَنًا قَلِيلًا فَصَدُّوا عَن
سَبِيلِهِ ۚ إِنَّهُمْ سَاءَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿9﴾

(10) ఏ విశ్వాసి విషయంలోనూ వారు బంధుత్వాన్ని లేదా ఒప్పందం నెరవేర్చటాన్ని ఖాతరు చేయరు. ఎల్లప్పుడూ నియమాలను ఉల్లంఘించేది వారే.

لَا يَرْقُبُونَ فِي مُؤْمِنٍ إِلًّا وَلَا ذِمَّةً ۚ وَأُولَٰئِكَ
هُمُ الْمُعْتَدُونَ ﴿10﴾

(11) ఒకవేళ వారు పశ్చాత్తాపపడితే, నమాజును స్థాపిస్తే, జకాత్ చెల్లిస్తే వారు మీ ధార్మిక సోదరులే. మేము మా ఆదేశాలను విజ్ఞుల కొరకు స్పష్ట పరుస్తున్నాము.

فَإِن تَابُوا وَأَقَامُوا الصَّلَاةَ وَآتَوُا الزَّكَاةَ
فَإِخْوَانُكُمْ فِي الدِّينِ ۗ وَنُفَصِّلُ الْآيَاتِ لِقَوْمٍ
يَعْلَمُونَ ﴿11﴾

وَإِنْ نَّكَثُوٓا أَيْمَانَهُمْ مِّنْ بَعْدِ عَهْدِهِمْ وَطَعَنُوا
فِي دِينِكُمْ فَقَاتِلُوٓا أَئِمَّةَ الْكُفْرِ ۙ إِنَّهُمْ لَآ
أَيْمَانَ لَهُمْ لَعَلَّهُمْ يَنْتَهُونَ ﴿12﴾
أَلَا تُقَاتِلُونَ قَوْمًا نَّكَثُوٓا أَيْمَانَهُمْ وَهَمُّوا
بِإِخْرَاجِ الرَّسُولِ وَهُمْ بَدَءُوكُمْ أَوَّلَ مَرَّةٍ ۚ
أَتَخْشَوْنَهُمْ ۚ فَاللَّهُ أَحَقُّ أَنْ تَخْشَوْهُ إِنْ كُنْتُمْ
مُّؤْمِنِينَ ﴿13﴾
قَاتِلُوهُمْ يُعَذِّبْهُمُ اللَّهُ بِأَيْدِيكُمْ وَيُخْزِهِمْ
وَيَنْصُرْكُمْ عَلَيْهِمْ وَيَشْفِ صُدُورَ قَوْمٍ
مُّؤْمِنِينَ ۙ ﴿14﴾
وَيُذْهِبْ غَيْظَ قُلُوبِهِمْ ۗ وَيَتُوبُ اللَّهُ عَلَىٰ مَنْ
يَّشَآءُ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿15﴾

أَمْ حَسِبْتُمْ أَنْ تُتْرَكُوا وَلَمَّا يَعْلَمِ اللَّهُ الَّذِينَ
جَاهَدُوا مِنْكُمْ وَلَمْ يَتَّخِذُوا مِنْ دُونِ اللَّهِ وَلَا
رَسُولِهِ وَلَا الْمُؤْمِنِينَ وَلِيجَةً ۚ وَاللَّهُ خَبِيرٌۢ بِمَا
تَعْمَلُونَ ﴿16﴾ 2 ع 10 8
مَا كَانَ لِلْمُشْرِكِينَ أَنْ يَّعْمُرُوا مَسَاجِدَ اللَّهِ
شَاهِدِينَ عَلَىٰٓ أَنْفُسِهِمْ بِالْكُفْرِ ۚ أُولَٰٓئِكَ
حَبِطَتْ أَعْمَالُهُمْ ۚ وَفِي النَّارِ هُمْ خَالِدُونَ ﴿17﴾

(12) ఒకవేళ ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వారు మళ్ళీ తమ ప్రమాణాలను భగ్నం చేస్తే, మీ ధర్మం విషయంలో దాడులు చేస్తే అవిశ్వాస నాయకులతో యుద్ధం చెయ్యండి. ఎందుకంటే వారి ప్రమాణాలకు ఎలాంటి విలువ లేదు. బహుశా (కరవాలం శక్తితోనే) వారు మానుకోవచ్చు. (13) తమ వాగ్దానాలను భంగంచేసిన వారితో ప్రవక్తను దేశం నుండి బహిష్కరించాలని నిర్ణయించుకున్న వారితో మీరు యుద్ధం చేయరా? అతిక్రమించింది వారేకదా! ఏమిటి, మీరు వారికి భయపడుతున్నారా? మీరు విశ్వాసులే అయితే మీరు భయపడటానికి అల్లాహ్‌యే ఎక్కువ అర్హుడు. (14) కనుక వారితో యుద్ధం చెయ్యండి. అల్లాహ్ మీ చేతుల మీదుగా వారిని శిక్షిస్తాడు. వారిని నీచులుగా, హీనులుగా చేసి అవమానం పాలు చేస్తాడు. ఇంకా వారికి వ్యతిరేకంగా మీకు సహాయం చేస్తాడు. అనేకమంది విశ్వాసుల హృదయాలను శాంతింపజేస్తాడు. (15) వారి గుండెల మంటను దూరం చేస్తాడు. ఇంకా తాను కోరిన వారికి పశ్చాత్తాప భాగ్యం కలుగజేస్తాడు. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేకవంతుడూను. (16) మీరు మిమ్మల్ని విడిచిపెట్టడం జరుగుతుందని అనుకుంటున్నారా? వాస్తవానికి మీలో ప్రాణాలకు తెగించి పోరాడే వారెవరో, అల్లాహ్‌నూ, ప్రవక్తనూ విశ్వాసులనూ మాత్రమే ఆప్తమిత్రులుగా చేసుకునే వారెవరో ఇంకా అల్లాహ్ చూడనే లేదు. మీరు ఏమి చేసినా అల్లాహ్‌కు తెలుస్తుంది. (17) విగ్రహారాధకులు అల్లాహ్ మస్జిదులకు సేవకులుగా, సంరక్షకులుగా వ్యవహరించటానికి తగరు. ఎందుకంటే వారే స్వయంగా అవిశ్వాసులమని తమకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తున్నారు. వారి కర్మలన్నీ వ్యర్థమైపోయాయి. నరకంలో వారు కలకాలం ఉంటారు.

اِنَّمَا يَعۡمُرُ مَسٰجِدَ اللّٰهِ مَنۡ اٰمَنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ
الۡاٰخِرِ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ وَلَمۡ يَخۡشَ
اِلَّا اللّٰهَ فَعَسٰٓى اُولٰٓـئِكَ اَنۡ يَّكُوۡنُوۡا مِنَ
الۡمُهۡتَدِيۡنَ ﴿18﴾
اَجَعَلۡتُمۡ سِقَايَةَ الۡحَـآجِّ وَعِمَارَةَ الۡمَسۡجِدِ
الۡحَـرَامِ كَمَنۡ اٰمَنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ وَجٰهَدَ
فِىۡ سَبِيۡلِ اللّٰهِ‌ؕ لَا يَسۡتَوٗنَ عِنۡدَ اللّٰهِ‌ؕ وَاللّٰهُ لَا
يَهۡدِى الۡقَوۡمَ الظّٰلِمِيۡنَ‌ۘ ﴿19﴾
اَلَّذِيۡنَ اٰمَنُوۡا وَهَاجَرُوۡا وَجٰهَدُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ
بِاَمۡوَالِهِمۡ وَاَنۡفُسِهِمۡ ۙ اَعۡظَمُ دَرَجَةً عِنۡدَ
اللّٰهِ‌ؕ وَاُولٰٓـئِكَ هُمُ الۡفَآئِزُوۡنَ ﴿20﴾
يُبَشِّرُهُمۡ رَبُّهُمۡ بِرَحۡمَةٍ مِّنۡهُ وَرِضۡوَانٍ وَّجَنّٰتٍ
لَّهُمۡ فِيۡهَا نَعِيۡمٌ مُّقِيۡمٌ ۙ ﴿21﴾
خٰلِدِيۡنَ فِيۡهَاۤ اَبَدًا‌ؕ اِنَّ اللّٰهَ عِنۡدَهٗۤ اَجۡرٌ عَظِيۡمٌ ﴿22﴾

(18) అల్లాహ్‌నూ, అంతిమదినాన్నీ విశ్వసించి నమాజును స్థాపించేవారు, జకాత్ చెల్లించేవారూ, కేవలం అల్లాహ్‌కే భయపడేవారు మాత్రమే అల్లాహ్ మసీదులకు సేవకులూ, సంరక్షకులూ కాగలరు. వీరే సరైన మార్గంలో నడుస్తారు. (19) అల్లాహ్‌నూ, అంతిమదినాన్నీ విశ్వసించి అల్లాహ్ మార్గంలో ప్రాణాలకు తెగించి కృషిచేసే వ్యక్తితో, హాజీలకు దాహం తీర్చటాన్ని, మస్జిదె హరామ్ సేవలు చెయ్యటాన్ని మీరు సమానంగా భావిస్తున్నారా? అల్లాహ్ వద్ద వారిద్దరూ సమానులు కారు. అల్లాహ్ దుర్మార్గులకు రుజుమార్గం చూపడు. (20) విశ్వసించి అల్లాహ్ మార్గంలో వలసపోయి, తమ ధన ప్రాణాలతో పోరాడినవారే అల్లాహ్ వద్ద గొప్పవారు. వారే సాఫల్యం పొందేవారు. (21) వారి ప్రభువు వారికి తన కారుణ్యం, తన సంతోషాల శుభవార్తనూ, శాశ్వత భోగాలు గల స్వర్గవనాల శుభవార్తనూ తెలుపుతున్నాడు. (22) ఎల్లప్పుడూ వారు వాటిలో ఉంటారు. నిస్సందేహంగా అల్లాహ్ వద్ద ఎంతో గొప్ప ప్రతిఫలం ఉంది.

1 – 22 ఆయత్‌ల వివరణ

వ్యాఖ్యానం : ప్రవక్త (స) తరపున అవిశ్వాసులకు కేవలం నాలుగు మాసాల గడువు ఇవ్వబడింది. ఇది జిల్ హిజ్జహ్ 10 నుండి ప్రారంభం అయ్యింది. ఇంకా రబీ ఉస్సానీ 10న ముగిసింది. ఈ గడువులోపల ఇస్లాం స్వీకరించాలి. ఇది అన్ని విధాలా క్షేమకరం. లేదా అరబ్ దేశం నుండి బయటికి పోవాలి. ఒకవేళ ఇస్లాం స్వీకరించకుండా అరబ్ దేశంలో ఉంటే కఠిన చర్య తీసుకోబడుతుంది. ఈ ఆదేశం నాలుగు మాసాల కన్నా తక్కువ గడువు ఉన్నవారికి ఇవ్వబడింది. అయితే కొందరితో నాలుగు మాసాల కన్నా అధికంగా గడువు ఉన్నవారిని ఇంకా గడువు మిగిలి ఉన్నవారికి పూర్తి గడువు ఇవ్వబడింది. (బుఖారీ – హ.నెం.1626)

6వ వాక్యం వివరణ : అవిశ్వాసుల్లో కొందరు ఖుర్ఆన్ వినాలని, వాస్తవం తెలుసుకోవాలని కుతూహలం గలవారు కూడా ఉన్నారని ఈ వాక్యంలో విశదపర్చబడింది. ఒకవేళ ఎవరైనా యుద్ధ సమయంలోనైనా శరణు కోరితే అతనికి రక్షణ కల్పించండి. అతను కోరినంత సేపు ఉండి ఖుర్ఆన్ వినాలి. అతను తిరిగి వెళ్ళదలచుకుంటే అతన్ని అతని ప్రాంతానికి సురక్షితంగా పంపించే ఏర్పాటు చేయాలి. దీని ఫలితంగా అతను తన సురక్షితమైన నివాసానికి చేరి ఎటువంటి బలవంతం, వత్తిడి లేకుండా ఆలోచిస్తాడు. తనకు నచ్చిన మార్గాన్ని అనుసరిస్తాడు. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَتَّخِذُوٓاْ ءَابَآءَكُمۡ
وَإِخۡوَٰنَكُمۡ أَوۡلِيَآءَ إِنِ ٱسۡتَحَبُّواْ ٱلۡكُفۡرَ عَلَى
ٱلۡإِيمَٰنِۚ وَمَن يَتَوَلَّهُم مِّنكُمۡ فَأُوْلَٰٓئِكَ هُمُ
ٱلظَّٰلِمُونَ ﴿23﴾

(23) ఓ విశ్వాసులారా! మీ తండ్రులనూ, మీ సోదరులను కూడా మీ సహచరులుగా చేసుకోకండి, ఒకవేళ వారు విశ్వాసం కంటే అధికంగా అవిశ్వాసానికి ప్రాధాన్యత ఇస్తే. మీలో వారిని సహచరులుగా చేసుకునేవారే దుర్మార్గులు.

قُلۡ إِن كَانَ ءَابَآؤُكُمۡ وَأَبۡنَآؤُكُمۡ وَإِخۡوَٰنُكُمۡ
وَأَزۡوَٰجُكُمۡ وَعَشِيرَتُكُمۡ وَأَمۡوَٰلٌ
ٱقۡتَرَفۡتُمُوهَا وَتِجَٰرَةٞ تَخۡشَوۡنَ كَسَادَهَا
وَمَسَٰكِنُ تَرۡضَوۡنَهَآ أَحَبَّ إِلَيۡكُم مِّنَ ٱللَّهِ
وَرَسُولِهِۦ وَجِهَادٖ فِي سَبِيلِهِۦ فَتَرَبَّصُواْ حَتَّىٰ يَأۡتِيَ
ٱللَّهُ بِأَمۡرِهِۦۗ وَٱللَّهُ لَا يَهۡدِي ٱلۡقَوۡمَ ٱلۡفَٰسِقِينَ ﴿24﴾ ع 3 9 17

(24) ఓ ప్రవక్తా! ఇలా అను, ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ బంధువులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు మందగిస్తాయేమోనని భయపడుతున్న మీ వ్యాపారాలు, మీరు ఇష్టపడే మీ గృహాలు అల్లాహ్ కంటే, ఆయన ప్రవక్త కంటే, ఆయన మార్గంలో శ్రమించటం కంటే మీకు ఎక్కువ ప్రియమైతే, అల్లాహ్ తన తీర్పును తీసుకువచ్చే వరకు నిరీక్షించండి. అల్లాహ్ పాపాత్ములకు మార్గం చూపడు."

7, 8 వాక్యాల వివరణ : ఈ వాక్యాల్లో ఒప్పందం రద్దు చేయడం గురించి, ఇంకా వారికి కేవలం నాలుగు నెలలు మాత్రమే గడువు ఇవ్వడం గురించి పేర్కొనబడింది. అల్లాహ్, ఆయన ప్రవక్త తరఫు నుండి వాళ్ళకు రక్షణ ఎలా లభిస్తుంది? వాళ్ళు విశ్వసించలేదు. ప్రవక్త (స)ని అనేక బాధలకు గురిచేసారు. సత్యానికి వ్యతిరేకంగా పోరాడారు. అసత్యాన్ని సమర్థించారు. భూమిపై అల్లకల్లోల్లాన్ని సృష్టించారు. అందువల్ల ప్రవక్త తరఫున ఎలాంటి మినహాయింపులకూ వారు అర్హులు కారు. అయితే హుదైబియా ఒడంబడిక సందర్భంగా హరమ్ వద్ద బనీ బక్ర్ బిన్ కనాన వారితో ప్రవక్త (స) ఒప్పందం చేసుకున్నారు. వారు మంచిగా ప్రవర్తించినంత వరకు వారితో మంచిగా ప్రవర్తించడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్) తరువాత బనీ బక్ర్ వాళ్ళు కూడా ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రవర్తించారు. ఈ సంఘటనను సూచిస్తూ ఇలాంటి వాగ్దాన భంగం చేసే వారితో ఒప్పందం ఎలా కుదురుతుందని, అవకాశం దొరికితే ముస్లిములను ఓడించాలనుకునే వారిపై ఏమాత్రం దయ చూపవద్దని ఆదేశించబడింది.

16వ వాక్యం వివరణ : వెనుకటి సూక్తులలో అవిశ్వాసులతో యుద్ధం చేయమని ఆదేశించిన తరువాత ఈ వాక్యంలో అల్లాహ్ (త) సహాబాలనుద్దేశించి ప్రపంచంలో మిమ్మల్ని పరీక్షించడం జరుగుతూ ఉంటుందని, మిమ్మల్ని పరీక్షించకుండా వదలిపెట్టడం జరగదని, ఒకసారి యుద్ధం రూపంలో, మరోసారి మరో రూపంలో పరీక్షలు వస్తుంటాయని సూచించటం జరిగింది. ఈ వాక్యంలో ప్రవక్త (స) శత్రువులతో స్నేహ సంబంధాలు ఉంచరాదని, వారిని ప్రేమించరాదని ముస్లిములను ఆదేశించడం జరిగింది. ఎందుకంటే ఇది పరీక్షించటానికే.

17 – 19 వాక్యాల వివరణ : అల్లాహ్ మస్జిదులు అంటే మస్జిదె హరామ్. అంటే దైవగృహం మస్జిదె హరామ్‌ని నిర్మించటం, సంరక్షించడం విశ్వాసుల బాధ్యతని, అవిశ్వాసుల విగ్రహారాధకుల బాధ్యత కాదని సెలవియ్యబడింది. 18వ వాక్యంలో బహిరంగంగా వారు చేసే పుణ్యకార్యాలు తవాఫ్, ఉమ్‌రహ్, హాజీల సేవ చేయటం – వీటివల్ల విశ్వాసం లేని కారణంగా ఎటువంటి ఫలితం లభించదని, ఏ పుణ్య కార్యమైనా విశ్వసించి ప్రవక్త (స) పద్ధతి ననుసరించి చేస్తే ప్రతిఫలం లభిస్తుందని, లేకపోతే శ్రమంతా వృధా అవుతుందని బోధించబడింది. (అహ్సనుల్ బయాన్)

لَقَدْ نَصَرَكُمُ اللّٰهُ فِيْ مَوَاطِنَ كَثِيْرَةٍ ۙ وَّيَوْمَ
حُنَيْنٍ ۙ اِذْ اَعْجَبَتْكُمْ كَثْرَتُكُمْ فَلَمْ تُغْنِ
عَنْكُمْ شَيْـًٔا وَّضَاقَتْ عَلَيْكُمُ الْاَرْضُ بِمَا
رَحُبَتْ ثُمَّ وَلَّيْتُمْ مُّدْبِرِيْنَ ۚ﴿25﴾

(25) అల్లాహ్ అనేక సందర్భాలలో మీకు సహాయం చేసి ఉన్నాడు. ఇటీవల హునైన్ సంగ్రామం రోజున ఆయన సహాయం యొక్క మహిమను మీరు చూసి ఉన్నారు. ఆ రోజు మీరు మీ సంఖ్యాబలాన్ని చూసి గర్వపడ్డారు. కాని అది మీకు ఏ విధంగానూ పనికిరాలేదు. భూమి విశాలంగా ఉన్నప్పటికీ మీకు ఇరుకైపోయింది. మీరు వెన్నుచూపి పారిపోయారు.

ثُمَّ اَنْزَلَ اللّٰهُ سَكِيْنَتَهٗ عَلٰى رَسُوْلِهٖ وَعَلَى
الْمُؤْمِنِيْنَ وَاَنْزَلَ جُنُوْدًا لَّمْ تَرَوْهَا وَعَذَّبَ
الَّذِيْنَ كَفَرُوْا ۭ وَذٰلِكَ جَزَاۗءُ الْكٰفِرِيْنَ ﴿26﴾

(26) తరువాత అల్లాహ్ తన ప్రశాంతతను తన ప్రవక్తపై విశ్వాసులపై అవతరింపజేసాడు. ఇంకా మీకు కనిపించని సైన్యాలను దించాడు. సత్య తిరస్కారులను శిక్షించాడు. సత్య తిరస్కారులకు లభించే ప్రతిఫలం ఇదే.

ثُمَّ يَتُوْبُ اللّٰهُ مِنْۢ بَعْدِ ذٰلِكَ عَلٰى مَنْ يَّشَاۗءُ ۭ
وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿27﴾

(27) దీని తరువాత అల్లాహ్ తాను కోరిన వారికి పశ్చాత్తాప భాగ్యాన్ని కూడా ప్రసాదిస్తాడు. అల్లాహ్ మన్నించేవాడూ, కరుణించేవాడూను.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّمَا الْمُشْرِكُوْنَ نَجَسٌ فَلَا
يَقْرَبُوا الْمَسْجِدَ الْحَرَامَ بَعْدَ عَامِهِمْ هٰذَا ۚ
وَاِنْ خِفْتُمْ عَيْلَةً فَسَوْفَ يُغْنِيْكُمُ اللّٰهُ مِنْ
فَضْلِهٖٓ اِنْ شَاۗءَ ۭ اِنَّ اللّٰهَ عَلِيْمٌ حَكِيْمٌ ﴿28﴾

(28) ఓ విశ్వాసులారా! నిస్సందేహంగా విగ్రహారాధకులు అపరిశుద్ధులు. కనుక ఈ సంవత్సరం తరువాత వారు మస్జిదె హరామ్ చుట్టు ప్రక్కలకు కూడా రాకూడదు. ఒకవేళ మీకు దారిద్ర్య భయం కలిగితే అల్లాహ్ తలచుకుంటే మిమ్మల్ని తన అనుగ్రహంతో సంపన్నులుగా చెయ్యటం అసంభవం కాదు. నిస్సందేహంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకం గలవాడూను.

قَاتِلُوا الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَلَا بِالْيَوْمِ
الْاٰخِرِ وَلَا يُحَرِّمُوْنَ مَا حَرَّمَ اللّٰهُ وَرَسُوْلُهٗ وَلَا
يَدِيْنُوْنَ دِيْنَ الْحَقِّ مِنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
حَتّٰى يُعْطُوا الْجِزْيَةَ عَنْ يَّدٍ وَّهُمْ صٰغِرُوْنَ ۧ﴿29﴾ ع 4 5 10

(29) గ్రంథ ప్రజలలో అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ విశ్వసించని వారికి, అల్లాహ్, ఆయన ప్రవక్త నిషిద్ధంగా నిర్ణయించిన దానిని నిషిద్ధంగా భావించని వారికి, ఇంకా సత్య ధర్మాన్ని తమ ధర్మంగా చేసుకోనివారికీ వ్యతిరేకంగా యుద్ధం చేయండి. వారు స్వయంగా తమ చేతులతో జిజ్‌యా ఇచ్చేవరకూ, లోబడి ఉండేవరకూ (వారితో యుద్ధం చెయ్యండి).

وَقَالَتِ الْيَهُودُ عُزَيْرٌ ابْنُ اللّٰهِ وَقَالَتِ النَّصٰرَى
الْمَسِيحُ ابْنُ اللّٰهِ ۖ ذٰلِكَ قَوْلُهُمْ بِأَفْوَاهِهِمْ ۖ
يُضَاهِئُونَ قَوْلَ الَّذِينَ كَفَرُوا مِنْ قَبْلُ ۚ
قٰتَلَهُمُ اللّٰهُ ۚ اَنّٰى يُؤْفَكُونَ ﴿30﴾
اِتَّخَذُوٓا اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا مِّنْ دُوْنِ
اللّٰهِ وَالْمَسِيحَ ابْنَ مَرْيَمَ ۚ وَمَآ اُمِرُوٓا اِلَّا
لِيَعْبُدُوٓا اِلٰهًا وَّاحِدًا ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ سُبْحٰنَهٗ
عَمَّا يُشْرِكُوْنَ ﴿31﴾
يُرِيدُوْنَ اَنْ يُّطْفِـُٔوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ وَيَاْبَى
اللّٰهُ اِلَّآ اَنْ يُّتِمَّ نُوْرَهٗ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ﴿32﴾
هُوَ الَّذِيْٓ اَرْسَلَ رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ
لِيُظْهِرَهٗ عَلَى الدِّيْنِ كُلِّهٖ ۙ وَلَوْ كَرِهَ
الْمُشْرِكُوْنَ ﴿33﴾

(30) “ఉజైర్ అల్లాహ్ కుమారుడు” అని యూదులు అంటారు. “మసీహ్ అల్లాహ్ కుమారుడు” అని క్రైస్తవులు అంటారు. ఇవన్నీ వారి నోటి మాటలు మాత్రమే. వారు తమ పూర్వీకుల్లోని అవిశ్వాసుల మాటలను అనుసరిస్తున్నారు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక! వారెలా మోసపోతున్నారు! (31) వారు అల్లాహ్‌ను కాదని తమ పండితులను, తమ సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు. ఇంకా ఇదేవిధంగా మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. వాస్తవానికి ఒకే దేవుని దాస్యం చేయమని మాత్రమే వారికి ఆదేశించబడింది. ఆయన తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ కారు. వారు కల్పించే భాగస్వామ్యులకు ఆయన అతీతుడు. (32) వారు తమ నోటితో ఊది అల్లాహ్ జ్యోతిని ఆర్పివేయాలని అనుకుంటున్నారు. కాని అల్లాహ్ తన జ్యోతిని పరిపూర్ణం చెయ్యకుండా వదలిపెట్టడు. అవిశ్వాసులకు ఇది ఎంత అయిష్టమైనా సరే. (33) తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్ని, సత్యధర్మాన్ని ఇచ్చి పంపినవాడు అల్లాహ్‌యే. దానిని ఇతర జీవన వ్యవస్థలన్నిటిపై ఆధిక్యం ప్రసాదించాలని, ఇది విగ్రహారాధకులకు ఎంత సహించరానిదైనా సరే.

23 – 33 వాక్యాల వివరణ

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులకు, విగ్రహారాధకులకు కాబతుల్లాహ్‌పై ఎట్టి అధికారము లేదని, అల్లాహ్‌నూ, అంతిమ దినాన్ని విశ్వసించినవారు, నమాజును స్థాపించేవారు, జకాత్ చెల్లించేవారు మాత్రమే అల్లాహ్ గృహానికి సంరక్షకులుగా వ్యవహరించగలరని తీర్పు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులతో, విగ్రహారాధకులతో యుద్ధం చేయమని ఈ విషయంలో బంధుత్వాన్ని గురించి కూడా ఆలోచించకూడదని, ఒక విశ్వాసి అల్లాహ్‌ను మాత్రమే అధికంగా ప్రేమించాలని, అల్లాహ్‌కన్నా అధికంగా బంధువులను ప్రేమించుట విశ్వాసానికి వ్యతిరేకం అని ఆదేశించబడింది. ఇంకా గ్రంథ ప్రజలతో కూడా యుద్ధం చేయమని, ఇంకా వారి నుండి జిజ్‌యా వసూలు చేయమని ఆదేశించబడింది.

25 – 27 వాక్యాల వివరణ : ఈ వాక్యాల్లో హునైన్ యుద్ధం గురించి ప్రస్తావించబడింది. ఇది మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య ఒక లోయ లాంటి ప్రదేశం. ఇక్కడ హవాజిన్, సఖీఫ్, బనూ హాషిమ్, బనూ సఅద్ మొదలైన అవిశ్వాసుల వర్గాలు ఉండేవి. వీరు విలువిద్యలో నిపుణులు. వీరు ముస్లిములతో యుద్ధం చేయటానికి సన్నాహాలు చేస్తున్నప్పుడు ఈ వార్త ప్రవక్త (స)కు అందింది. అప్పుడు ప్రవక్త (స) 12000 మంది సైన్యంతో వీరితో యుద్ధం చేయటానికి హునైన్ బయలుదేరారు. కొందరు సహాబాలకు అల్లాహ్‌కు బదులు తమ అధిక సంఖ్యపై

నమ్మకం పెరిగింది. ఎందుకంటే అవిశ్వాసుల సంఖ్య కేవలం 4 వేలు మాత్రమే ఉంది. ఒక్కసారిగా "ఈనాడు మేము అధికంగా ఉన్నాము. మేమే గెలుపొందుతాం" అని తమ సంతోషాన్ని వ్యక్తం చేయసాగారు. ఇది అల్లాహ్‌కు ఎంతమాత్రం నచ్చలేదు. ఫలితంగా హవాజిన్ తెగకు చెందినవారు విల్లంబులతో ముస్లిములపై అకస్మాత్తుగా దాడిచేసారు. ముస్లిములు నిస్సహాయతకు గురయ్యారు. పారిపోవాలని ప్రయత్నించారు. యుద్ధ మైదానంలో ప్రవక్త (స) ఇంకా సుమారు వందమంది ముస్లిములు మాత్రమే మిగిలారు. ప్రవక్త (స) ముస్లిములను ఒకచోట చేర్చటానికి పిలవవలసిందిగా అబ్బాస్ (రజి)ని ఆదేశించారు. ఆయన పిలుపు విని ముస్లిములు చాలా సిగ్గుపడ్డారు. మళ్ళీ యుద్ధ మైదానంలోనికి వచ్చేసారు. ముస్లిములందరూ కలసికట్టుగా పోరాడారు. అల్లాహ్ వారికి విజయం ప్రసాదించాడు. అల్లాహ్ వారిపై ప్రశాంతతను అవతరింపజేసాడు. ఫలితంగా వారి హృదయాల నుండి శత్రుభయం అదృశ్యమయింది. ఆ తరువాత అల్లాహ్ దైవదూతలను అవతరింపజేసి వారికి సహాయం చేసాడు. (అహ్‌సనుల్ బయాన్)

30వ వాక్యం వివరణ : యూదులు ఉజైర్ (అ)ని అల్లాహ్ కుమారుడని, క్రైస్తవులు ఈసా (అ)ని అల్లాహ్ కుమారుడని కల్పించేవారు. అల్లాహ్ వారి మూఢ విశ్వాసాలను ఖండిస్తూ ఇవన్నీ మీ ప్రగల్భాలనీ, ఆధారం లేని వాదనలని విశదపర్చాడు. వీటిని వీడకపోతే మిమ్మల్ని నాశనం చేయడం తథ్యమని ఆదేశించబడింది. ప్రవక్త (స) విషయంలో కూడా చాలామంది ముస్లిములు చాలా విషయాలను కల్పించారు. ఇలాంటి వారు ఈ వాక్యం నుండి గుణపాఠం నేర్చుకోవాలి.

ముస్లిములారా! తప్పుడు వాదనలను, ప్రగల్భాలను విడనాడండి, పశ్చాత్తాపం చెందండి. లేదా అల్లాహ్ మిమ్మల్ని నాశనం చేస్తాడు. గుర్తుంచుకోండి. ఉజైర్ (అ), ఈసా (అ), ముహమ్మద్ ప్రవక్త (స) ఇంకా ఇతర ప్రవక్తలందరూ కేవలం దేవుని దాసులు, దేవుని ప్రవక్తలు మరియు మానవులు మాత్రమే. అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు : "ఓ ప్రవక్తా! ఇలా పలుకు, "నా ప్రభువు మీరు కల్పించే కల్పితాలకు అతీతుడు, పరిశుద్ధుడు. నేను కేవలం మానవుణ్ణి మరియు ప్రవక్తను." (బనీ ఇస్రాయీల్ – 93)

31 – 33 వాక్యాల వివరణ : యూదుల మార్గదర్శకత్వం కొరకు అల్లాహ్ మూసా (అ)పై తౌరాతును అవతరింపజేసాడు. అదేవిధంగా క్రైస్తవుల కొరకు ఈసా (అ)పై ఇంజీలును అవతరింపజేసాడు. కాని వారు తమ ప్రవక్తల మరణానంతరం దైవ గ్రంథాలను వదలి తమ మనోకాంక్షలకు దాసులైపోయారు. ఎవరి మాట నచ్చితే వారిని అనుసరించేవారు. ఇవి దైవగ్రంథాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని ఆలోచించరు. వారి పండితులు దేన్ని హరామ్ హలాల్‌గా నిర్ణయిస్తే వాటినే హరామ్ హలాల్‌గా స్వీకరిస్తారు. ఈ విధంగా వారు తమ పండితుల అంధానుసరణ ద్వారా ప్రవక్తల బోధనలను మరచిపోయారు. హరామ్ – హలాల్ అధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. కాని మీరు ఈ అధికారాన్ని మీ పండితులకు కట్టబెట్టారు. ఈ విధంగా మీరు మీ పండితులను ఆరాధ్యులుగా చేసుకున్నారు. (ఇతర వివరాలకు సూరె బఖరహ్ – 13, 79 చూడండి). ముస్నద్ అహ్మద్, తిర్మిజీలో అదీ బిన్ హాతిమ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు : ఒకసారి ఆయన ప్రవక్త (స) వద్దకు వచ్చారు. ఆయన మెడలో వెండితో చేయబడిన శిలువ ఉండేది. (అతను అజ్ఞాన కాలంలో క్రైస్తవ మతం స్వీకరించాడు). ప్రవక్త (స) సూరె తౌబహ్ 31వ వాక్యం పఠించారు. అదీ బిన్ హాతిమ్ "క్రైస్తవులు తమ పండితులను ఆరాధించటం లేదు కదా! మరి ఆరాధ్యులు ఎలా చేసుకున్నారు?" అని ప్రశ్నించారు. ప్రవక్త (స) ఇలా అన్నారు : "పండితులు హలాల్‌ని హరామ్‌గా, హరామ్‌ని హలాల్‌గా చేస్తే వారిని అనుసరించారా లేదా! వారిని ఆరాధ్యులుగా చేసుకోవటం అంటే ఇదే." (తిర్మిజీ – హ.నెం.3095) (తైసీరుర్రహ్మాన్)

32, 33 వాక్యాల్లో ధర్మ వ్యతిరేక పండితుల గురించి, అవిశ్వాసులైన విగ్రహారాధకుల చేష్టల గురించి

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِنَّ كَثِيْرًا مِّنَ الْاَحْبَارِ
وَالرُّهْبَانِ لَيَاْكُلُوْنَ اَمْوَالَ النَّاسِ بِالْبَاطِلِ
وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ وَالَّذِيْنَ يَكْنِزُوْنَ
الذَّهَبَ وَالْفِضَّةَ وَلَا يُنْفِقُوْنَهَا فِيْ سَبِيْلِ اللّٰهِ ۙ
فَبَشِّرْهُمْ بِعَذَابٍ اَلِيْمٍ ۙ﴿34﴾
يَّوْمَ يُحْمٰى عَلَيْهَا فِيْ نَارِ جَهَنَّمَ فَتُكْوٰى بِهَا
جِبَاهُهُمْ وَجُنُوْبُهُمْ وَظُهُوْرُهُمْ ؕ هٰذَا مَا
كَنَزْتُمْ لِاَنْفُسِكُمْ فَذُوْقُوْا مَا كُنْتُمْ
تَكْنِزُوْنَ ﴿35﴾
اِنَّ عِدَّةَ الشُّهُوْرِ عِنْدَ اللّٰهِ اثْنَا عَشَرَ شَهْرًا فِيْ
كِتٰبِ اللّٰهِ يَوْمَ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ مِنْهَاۤ
اَرْبَعَةٌ حُرُمٌ ؕ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ ۙ فَلَا
تَظْلِمُوْا فِيْهِنَّ اَنْفُسَكُمْ وَقَاتِلُوا الْمُشْرِكِيْنَ
كَآفَّةً كَمَا يُقَاتِلُوْنَكُمْ كَآفَّةً ؕ وَاعْلَمُوْۤا اَنَّ اللّٰهَ
مَعَ الْمُتَّقِيْنَ ﴿36﴾
اِنَّمَا النَّسِيْٓءُ زِيَادَةٌ فِي الْكُفْرِ يُضَلُّ بِهِ الَّذِيْنَ
كَفَرُوْا يُحِلُّوْنَهٗ عَامًا وَّيُحَرِّمُوْنَهٗ عَامًا لِّيُوَاطِـُٔوْا
عِدَّةَ مَا حَرَّمَ اللّٰهُ فَيُحِلُّوْا مَا حَرَّمَ اللّٰهُ ؕ زُيِّنَ
لَهُمْ سُوْٓءُ اَعْمَالِهِمْ ؕ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ
الْكٰفِرِيْنَ ﴿37﴾ 5 ع 8 11

(34) ఓ విశ్వాసులారా! గ్రంథ ప్రజలలో చాలామంది పండితుల స్థితి, సన్యాసుల స్థితి ఎటువంటిదంటే, వారు ప్రజల సొమ్మును అధర్మంగా తింటారు. వారిని అల్లాహ్ మార్గం అనుసరించకుండా నిరోధిస్తారు. వెండి బంగారాలను కూడబెట్టి వాటిని దైవమార్గంలో ఖర్చుపెట్టని వారికి వ్యధాభరితమైన శిక్ష ఉందనే శుభవార్తను తెలియజెయ్యి. (35) వెండి బంగారాలు నరకాగ్నిలో కాల్చబడే ఆ రోజు వాటితో వారి నొసటిపై, వారి ప్రక్కలపై, వారి వీపులపై వాతలు వెయ్యబడతాయి. ఇది మీ కొరకు మీరు కూడబెట్టుకున్నదే. మీరు కూడబెట్టుకున్న దాన్ని మీరే రుచి చూడండి (అని వారితో అనబడుతుంది). (36) యదార్థంగా ఆకాశాన్నీ, భూమినీ అల్లాహ్ సృష్టించినప్పటి నుండి అల్లాహ్ గ్రంథంలో మాసాల సంఖ్య పన్నెండు మాత్రమే. వాటిలో నాలుగు నిషిద్ధ మాసాలు. ఇదే స్థిరమైన ధర్మం. కనుక ఈ నాలుగు మాసాలలో మీకు మీరు అన్యాయం చేసుకోకండి. విగ్రహారాధకులతో కలసికట్టుగా పోరాడండి. వారందరూ మీతో పోరాడే విధంగా, అల్లాహ్ భయభక్తులు గల వారితోనే ఉంటాడని తెలుసుకోండి. (37) "నసీ" అవిశ్వాసంలో అదనపు పాపకార్యం. దీనిద్వారా ఈ అవిశ్వాసులు మార్గభ్రష్టతకు గురిచెయ్యబడతారు. ఒక సంవత్సరం ఒక మాసాన్ని ధర్మసమ్మతం చేసుకుంటారు. మరొక సంవత్సరం దాన్నే నిషిద్ధం చేసుకుంటారు. అల్లాహ్ నిషేధించిన మాసాల సంఖ్యను పూర్తిచేయాలనీ, ఇంకా అల్లాహ్ నిషేధించిన దానిని ధర్మ సమ్మతం చేసుకోవాలని (ఈ విధంగా చేస్తారు). వారి దుష్కార్యాలు వారికి మనోహరమైనవిగా చూపబడ్డాయి. అయితే అల్లాహ్ సత్య తిరస్కారులకు సన్మార్గం చూపడు.

వివరించబడింది, వీళ్ళు ఇస్లాంకు వ్యతిరేకంగా అపోహలు సృష్టించి ప్రజలను ఇస్లాం నుండి దూరం చేసేవారు. ఇలాంటి వారు కుట్రలు పన్ని అల్లాహ్ ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నారు. కాని అల్లాహ్‌తో ఎవరూ గెలవలేరు. మీ కుట్రలు మీరు చెయ్యండి, అల్లాహ్ తన ధర్మాన్ని ప్రపంచమంతా వ్యాపింపజేస్తాడు.

https://teluguislam.net/quran/

(38) ఓ విశ్వాసులారా! మీకు ఏమయింది? మీతో అల్లాహ్ మార్గంలో బయలుద్దేరండి అని ఆదేశించినపుడు మీరు నేలకు అతుక్కుపోయారు? మీరు పరలోకానికి బదులు ప్రాపంచిక జీవితాన్ని కోరుకున్నారా? ప్రాపంచిక జీవితపు సకల సామగ్రి పరలోక సుఖాల ముందు చాలా స్వల్పమయినదని తెలుసుకోండి.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا مَا لَـكُمۡ اِذَا قِيۡلَ لَـكُمُ
انْفِرُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ اثَّاقَلۡتُمۡ اِلَى الۡاَرۡضِ‌ؕ
اَرَضِيۡتُمۡ بِالۡحَيٰوةِ الدُّنۡيَا مِنَ الۡاٰخِرَةِ‌ ۚ فَمَا
مَتَاعُ الۡحَيٰوةِ الدُّنۡيَا فِى الۡاٰخِرَةِ اِلَّا قَلِيۡلٌ ﴿38﴾

(39) మీరే గనుక లేవకపోతే అల్లాహ్ మీకు వ్యధాభరితమైన శిక్ష విధిస్తాడు. ఇంకా మీ స్థానంలో మరొక సంఘాన్ని ప్రభవింపజేస్తాడు. మీరు అల్లాహ్‌కు ఏమాత్రం నష్టం కలిగించలేరు. ఆయనకు ప్రతి వస్తువుపై అధికారం ఉంది.

اِلَّا تَنۡفِرُوۡا يُعَذِّبۡكُمۡ عَذَابًا اَلِيۡمًا ۙ وَّيَسۡتَبۡدِلۡ
قَوۡمًا غَيۡرَكُمۡ وَلَا تَضُرُّوۡهُ شَيۡـئًا‌ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ
شَىۡءٍ قَدِيۡرٌ ﴿39﴾

(40) ఒకవేళ మీరు ప్రవక్తకు సహాయం చేయకపోతే మరేం ఫర్వాలేదు. అవిశ్వాసులు అతన్ని బహిష్కరించినపుడు, అతను ఇద్దరిలో రెండవవాడు. గుహలో వారిద్దరు మాత్రమే ఉన్నప్పుడు, అతడు తన స్నేహితునితో "విచారపడకు, అల్లాహ్ మన వెంట ఉన్నాడు" అని అన్నప్పుడు అల్లాహ్ అతనికి సహాయం చేసాడు. అప్పుడు అల్లాహ్ అతనిపై తన ప్రశాంతతను అవతరింపజేసాడు. మీకు కనిపించని దళాలతో అతనికి సహాయపడ్డాడు. అవిశ్వాసుల మాటను అవమానపరిచాడు. అల్లాహ్ మాట అన్ని విధాలా సర్వోత్తమమైనది. అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడూను.

اِلَّا تَـنۡصُرُوۡهُ فَقَدۡ نَصَرَهُ اللّٰهُ اِذۡ اَخۡرَجَهُ الَّذِيۡنَ
كَفَرُوۡا ثَانِىَ اثۡنَيۡنِ اِذۡ هُمَا فِى الۡغَارِ اِذۡ يَقُوۡلُ
لِصَاحِبِهٖ لَا تَحۡزَنۡ اِنَّ اللّٰهَ مَعَنَا‌ ۚ فَاَنۡزَلَ اللّٰهُ
سَكِيۡنَـتَهٗ عَلَيۡهِ وَاَيَّدَهٗ بِجُنُوۡدٍ لَّمۡ تَرَوۡهَا وَجَعَلَ
كَلِمَةَ الَّذِيۡنَ كَفَرُوا السُّفۡلٰى‌ ؕ وَكَلِمَةُ اللّٰهِ هِىَ
الۡعُلۡيَا‌ ؕ وَاللّٰهُ عَزِيۡزٌ حَكِيۡمٌ ﴿40﴾

(41) తేలిగ్గానైనా, బరువుగానైనా సరే బయలుదేరండి. మీ సంపదలకూ మీ ప్రాణాలకూ తెగించి, అల్లాహ్ మార్గంలో పోరాడండి. మీరేగనుక తెలుసుకుంటే ఇదే మీకు శ్రేయస్కరమైనది.

اِنْفِرُوۡا خِفَافًا وَّثِقَالًا وَّجَاهِدُوۡا بِاَمۡوَالِكُمۡ
وَاَنۡفُسِكُمۡ فِىۡ سَبِيۡلِ اللّٰهِ‌ ؕ ذٰ لِكُمۡ خَيۡرٌ لَّـكُمۡ
اِنۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿41﴾

https://teluguislam.net/quran/

لَوْ كَانَ عَرَضًا قَرِيبًا وَّسَفَرًا قَاصِدًا لَّاتَّبَعُوكَ
وَلٰكِنْ بَعُدَتْ عَلَيْهِمُ الشُّقَّةُ ؕ وَسَيَحْلِفُوْنَ
بِاللّٰهِ لَوِ اسْتَطَعْنَا لَخَرَجْنَا مَعَكُمْ ۚ يُهْلِكُوْنَ
اَنْفُسَهُمْ ۚ وَاللّٰهُ يَعْلَمُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿42﴾ 6 ع 5 12

عَفَا اللّٰهُ عَنْكَ ۚ لِمَ اَذِنْتَ لَهُمْ حَتّٰى يَتَبَيَّنَ
لَكَ الَّذِيْنَ صَدَقُوْا وَتَعْلَمَ الْكٰذِبِيْنَ ﴿43﴾

لَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ
الْاٰخِرِ اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ
وَاللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ ﴿44﴾
اِنَّمَا يَسْتَاْذِنُكَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ وَارْتَابَتْ قُلُوْبُهُمْ فَهُمْ فِيْ
رَيْبِهِمْ يَتَرَدَّدُوْنَ ﴿45﴾

(42) ఓ ప్రవక్తా! లాభాలు తేలిగ్గా లభిస్తే, ప్రయాణం సులభతరమైతే వారు తప్పకుండా మీ వెంట రావటానికి సిద్ధపడేవారు. కాని వారికి ఈ మార్గం ఎంతో కష్టతరమైనదిగా కనిపించింది. ఇపుడు వారు అల్లాహ్‌పై ప్రమాణం చేసి అంటారు. మేమే గనుక వచ్చే స్థితిలో ఉంటే తప్పకుండా మీ వెంట వచ్చి ఉండేవారం. వారు తమను తాము నాశనం చేసుకుంటున్నారు. వారు అసత్యవాదులని అల్లాహ్‌కు బాగా తెలుసు. (43) ఓ ప్రవక్తా! అల్లాహ్ నిన్ను క్షమించుగాక! నీవు వారికి అనుమతి ఎందుకు ఇచ్చావు? (వారికి అనతి ఇవ్వకుండా ఉంటే) ఎవరు సత్యవంతులో నీకు తెలిసిపోయేది. అసత్యవాదులను కూడా నీవు తెలుసుకొని ఉండేవాడవు. (44) అల్లాహ్‌ని, అంతిమదినాన్ని విశ్వసించేవారు తమ ప్రాణాలకు, తమ సంపదలకు తెగించి పోరాడే విషయంలో తమను మన్నించవలసిందిగా నిన్ను ఎన్నటికీ అభ్యర్థించరు. భయభక్తులు గలవారిని గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు. (45) అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించనివారు మాత్రమే ఇటువంటి అభ్యర్థనలను చేస్తారు. వారి హృదయాలు సంశయానికి లోనై ఉంటాయి. వారు తమ సందేహాలలో ఊగిసలాడుతూ ఉంటారు.

34 – 45 ఆయత్‌ల వివరణ :

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులతో, విగ్రహారాధకులతో, గ్రంథ ప్రజలతో యుద్ధం గురించి ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో నిషేధించిన మాసాలలో యుద్ధం చేయకూడదని, రజబ్, జీఖఅదహ్, జిల్‌హిజ్జహ్ మరియు ముహర్రమ్ పవిత్ర మాసాలని, వీటిలో శాంతి నెలకొల్పాలని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ కపటుల్లారా! మీరు జిహాద్ నుండి తప్పించుకోజూస్తున్నారు. గుర్తుంచుకోండి! ఒకవేళ మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే అల్లాహ్‌కు మీరు ఏమాత్రం నష్టం కలిగించలేరు. మిమ్మల్ని మీరే నష్టపర్చుకుంటారు. అల్లాహ్ మీ స్థానంలో ఇతరుల్ని ప్రభవింపజేస్తాడు అని హెచ్చరించబడింది. ఆ సంఘటనను గుర్తుకు తెచ్చుకోండి! మా ప్రవక్త సౌర్ గుహలో ఉన్నప్పుడు అతనితో పాటు ఇంకో వ్యక్తి ఉండేవాడు. అంటే అబూబకర్ (రజి). జాతి మొత్తం వారి గురించి కరవాలాలు చేతబట్టి గాలిస్తూ ఉంది. అల్లాహ్ తన ప్రవక్తను రక్షించాడు. మంచి పని చేస్తే దానికి తప్పకుండా ప్రతిఫలం లభిస్తుంది. దానివల్ల అల్లాహ్‌కు ఎలాంటి లాభం లేదు. ఒకవేళ మీరు ఇస్లాం సేవలో పాల్గొనకపోతే అల్లాహ్ ఇతరుల్ని నియమిస్తాడు. వారు దాన్ని పూర్తిగా నిర్వర్తిస్తారు.

https://teluguislam.net/quran/

وَلَوْ اَرَادُوا الْخُرُوْجَ لَاَعَدُّوْا لَهٗ عُدَّةً وَّلٰكِنْ كَرِهَ اللّٰهُ انْۢبِعَاثَهُمْ فَثَبَّطَهُمْ وَقِيْلَ اقْعُدُوْا مَعَ الْقٰعِدِيْنَ ﴿46﴾

(46) నిజంగానే ఒకవేళ వారికి బయలుదేరాలనే ఉద్దేశం ఉంటే, దాని కొరకు వారు ఏమైనా సన్నాహాలు చేసి ఉండేవారు. అసలు వారు బయలు దేరటం అల్లాహ్‌కు ఎంతమాత్రం ఇష్టం లేదు. అందువల్ల ఆయన వారికి సోమరితనాన్ని కలుగజేసాడు. ఇంకా "మీరు రానివారితో పాటు ఉండిపోండి" అని వారికి చెప్పబడింది.

لَوْ خَرَجُوْا فِيْكُمْ مَّا زَادُوْكُمْ اِلَّا خَبَالًا وَّلَاْاَوْضَعُوْا خِلٰلَكُمْ يَبْغُوْنَكُمُ الْفِتْنَةَ ۚ وَفِيْكُمْ سَمّٰعُوْنَ لَهُمْ ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ﴿47﴾

(47) వారే గనుక మీతో బయలుదేరి ఉంటే మీకు కీడు తప్ప మరి దేన్నీ అధికం చేసేవారు కారు. వారు మీ మధ్య విభేదాల్ని సృష్టించే ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీలో చాలామంది వారి మాటలను శ్రద్ధగా వినేవారున్నారు. దుర్మార్గుల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.

34, 35 వాక్యాల వివరణ : అహ్‌బార్ అంటే ఒక విషయాన్ని మంచి పద్ధతిలో సమర్పించే వ్యక్తులు. అందమైన మరియు ఎన్నో హంగులతో అల్లబడిన వస్త్రాన్ని కూడా మెహ్‌బర్ అంటారు. ఇక్కడ అహ్‌బార్ అంటే యూద పండితులు. రుహ్‌బాన్ అంటే క్రైస్తవ పండితులు. ఈ రెండు వర్గాలకు చెందిన పండితులు దైవగ్రంథాలను కలగాపులగం చేసి ప్రజల మనోకాంక్షలకు అనుగుణంగా సమాధానాలను కల్పించేవారు. ప్రజలను అల్లాహ్ మార్గం నుండి దూరం చేసేవారు. ఇంకా ప్రజల నుండి అధర్మంగా ధనాన్ని వసూలుచేసేవారు. మహాప్రవక్త (స) ఇలా పలికారు – "మీరు పూర్వపు జాతుల పద్ధతులను అనుసరిస్తారు." (సహీహ్ బుఖారీ – హ.నెం.6775). దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఈనాడు ముస్లిము పండితుల పరిస్థితి కూడా ఇలాగే తయారైంది. ప్రజలను ఖుర్‌ఆన్ హదీసుల నుండి దూరంచేసి నరకాగ్నితో తమ పొట్టలను నింపుతున్నారు. అందువల్లే ముస్లిములు ఇలాంటి వారి నుండి తమను తాము కాపాడుకోవాలి. ఖుర్‌ఆన్ హదీసులను మాత్రమే అనుసరించాలి. ఫలితంగా ఉభయ లోకాల్లోనూ సాఫల్యం లభిస్తుంది.

36, 37 వాక్యాల వివరణ : అవిశ్వాసులు, విగ్రహారాధకులు యుద్ధాలు చేయడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి నెలల సంఖ్యలో మార్పులు చేర్పులు చేసేవారు. తమ ఇష్టం వచ్చినట్లుగా నెలల సంఖ్యను పూర్తిచేసేవారు. అల్లాహ్ (త) జీఖఅదహ్, జిల్‌హిజ్జహ్, ముహర్రమ్, రజబ్ మాసాలను పవిత్ర నెలలుగా ఖరారు చేశాడు. భూమ్యాకాశాలను సృష్టించినప్పటి నుండి నెలల సంఖ్య ఈ విధంగానే ఉంది. తమ ఇష్టం వచ్చినట్లుగా నెలల్లో మార్పులు చేర్పులు చేసేవారు.

38 – 45 వాక్యాల వివరణ : ఈ వాక్యాల్లో అల్లాహ్ కపటుల గురించి ప్రస్తావించాడు. వీరిని యుద్ధం గురించి ఆదేశిస్తే రకరకాల కారణాలను చూపేవారు. మేము ఇంట్లోనే ఉంటామని అనుమతి కోరేవారు. ఎందుకంటే వీళ్ళు అల్లాహ్‌ని, తీర్పుదినాన్ని ఎంతమాత్రం విశ్వసించేవారు కారు. అందువల్లే ప్రాపంచిక లాభం కాంక్షించేవారు. సులభంగా ధనం దక్కితే వెళ్ళేవారు. శ్రమ, కష్టం ఉంటే వెళ్ళేవారు కారు. ఇలాంటి వారి కోసం వ్యధాభరితమైన శిక్ష ఉంది.

(48) ఇంతకు ముందు కూడా వారు విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేసారు. మిమ్మల్ని ఓడించటానికి, వారు అన్ని రకాల వ్యూహాలను ప్రయోగించారు. చివరికి వారి అభీష్టానికి వ్యతిరేకంగా సత్యం వచ్చేసింది. అల్లాహ్ ఆదేశం బహిర్గతమయింది. (49) వారిలో ఒకడు ఇలా అంటున్నాడు : “నాకు అనుమతించండి. నన్ను పరీక్షకు గురిచెయ్యకండి” వినండి! వారు పరీక్షకే గురిచేయబడ్డారు. నరకం అవిశ్వాసులను చుట్టుముట్టి ఉంది. (50) మీకు మేలు కలిగితే వారికి బాధ కలుగుతుంది. మీకు ఆపద వచ్చినప్పుడు వారు ముఖాన్ని త్రిప్పుకొని సంతోషంతో పొంగిపోతూ ఇలా అంటూ మరలిపోతారు. “మేము ముందే మా వ్యవహారాన్ని చక్కబెట్టుకోవటం మంచిదయింది.” (51) వారితో ఇలా అనండి, “అల్లాహ్ మా కొరకు వ్రాసి ఉంచింది తప్ప మాకు ఏదీ ఎంతమాత్రం కలుగదు. అల్లాహ్ మాత్రమే మా సంరక్షకుడు. విశ్వాసులు ఆయన్నే నమ్ముకోవాలి. (52) వారితో ఇలా పలకండి : “మీరు మా విషయంలో దేని గురించి నిరీక్షిస్తున్నారో అది, రెండు మంచి విషయాల్లో ఒకటి తప్ప మరేముంది? మీ విషయంలో మేము నిరీక్షిస్తున్నది ఏమిటంటే, అల్లాహ్ స్వయంగా మిమ్మల్ని శిక్షిస్తాడా లేదా మా చేతుల ద్వారా శిక్షిస్తాడా అనేదే. సరే, మీరు కూడా నిరీక్షించండి. మీతో పాటు మేము కూడా నిరీక్షిస్తాము. (53-54) వారితో ఇలా అనండి, “మీరు మీ సంపదలను సంతోషంగా ఖర్చుచేసినా లేదా అయిష్టంగా ఖర్చుచేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడకపోవటానికి అసలు కారణం వారు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ తిరస్కరించారు. నమాజును సోమరితనంతో పాటిస్తారు. అల్లాహ్ మార్గంలో అయిష్టంగా ఖర్చు చేస్తారు.

لَقَدِ ابْتَغَوُا الْفِتْنَةَ مِنْ قَبْلُ وَقَلَّبُوْا لَكَ الْاُمُوْرَ حَتّٰى جَآءَ الْحَقُّ وَظَهَرَ اَمْرُ اللّٰهِ وَهُمْ كٰرِهُوْنَ ﴿48﴾

وَمِنْهُمْ مَّنْ يَّقُوْلُ ائْذَنْ لِّيْ وَلَا تَفْتِنِّيْ ؕ اَلَا فِي الْفِتْنَةِ سَقَطُوْا ؕ وَاِنَّ جَهَنَّمَ لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ ﴿49﴾

اِنْ تُصِبْكَ حَسَنَةٌ تَسُؤْهُمْ ۚ وَاِنْ تُصِبْكَ مُصِيْبَةٌ يَّقُوْلُوْا قَدْ اَخَذْنَاۤ اَمْرَنَا مِنْ قَبْلُ وَيَتَوَلَّوْا وَّهُمْ فَرِحُوْنَ ﴿50﴾

قُلْ لَّنْ يُّصِيْبَنَاۤ اِلَّا مَا كَتَبَ اللّٰهُ لَنَا ۚ هُوَ مَوْلٰىنَا ۚ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ﴿51﴾

قُلْ هَلْ تَرَبَّصُوْنَ بِنَاۤ اِلَّاۤ اِحْدَى الْحُسْنَيَيْنِ ؕ وَنَحْنُ نَتَرَبَّصُ بِكُمْ اَنْ يُّصِيْبَكُمُ اللّٰهُ بِعَذَابٍ مِّنْ عِنْدِهٖۤ اَوْ بِاَيْدِيْنَا ۖ فَتَرَبَّصُوْۤا اِنَّا مَعَكُمْ مُّتَرَبِّصُوْنَ ﴿52﴾

قُلْ اَنْفِقُوْا طَوْعًا اَوْ كَرْهًا لَّنْ يُّتَقَبَّلَ مِنْكُمْ ؕ اِنَّكُمْ كُنْتُمْ قَوْمًا فٰسِقِيْنَ ﴿53﴾

وَمَا مَنَعَهُمْ اَنْ تُقْبَلَ مِنْهُمْ نَفَقٰتُهُمْ اِلَّاۤ اَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَبِرَسُوْلِهٖ وَلَا يَاْتُوْنَ الصَّلٰوةَ اِلَّا وَهُمْ كُسَالٰى وَلَا يُنْفِقُوْنَ اِلَّا وَهُمْ كٰرِهُوْنَ ﴿54﴾

فَلَا تُعۡجِبۡكَ اَمۡوَالُهُمۡ وَلَاۤ اَوۡلَادُهُمۡ ؕ اِنَّمَا
يُرِيۡدُ اللّٰهُ لِيُعَذِّبَهُمۡ بِهَا فِى الۡحَيٰوةِ الدُّنۡيَا
وَتَزۡهَقَ اَنۡفُسُهُمۡ وَهُمۡ كٰفِرُوۡنَ ﴿55﴾
وَيَحۡلِفُوۡنَ بِاللّٰهِ اِنَّهُمۡ لَمِنۡكُمۡ ؕ وَمَا هُمۡ مِّنۡكُمۡ
وَلٰكِنَّهُمۡ قَوۡمٌ يَّفۡرَقُوۡنَ ﴿56﴾
لَوۡ يَجِدُوۡنَ مَلۡجَاً اَوۡ مَغٰرٰتٍ اَوۡ مُدَّخَلًا لَّوَلَّوۡا
اِلَيۡهِ وَهُمۡ يَجۡمَحُوۡنَ ﴿57﴾
وَمِنۡهُمۡ مَّنۡ يَّلۡمِزُكَ فِى الصَّدَقٰتِ ۚ فَاِنۡ اُعۡطُوۡا
مِنۡهَا رَضُوۡا وَاِنۡ لَّمۡ يُعۡطَوۡا مِنۡهَاۤ اِذَا هُمۡ
يَسۡخَطُوۡنَ ﴿58﴾
وَلَوۡ اَنَّهُمۡ رَضُوۡا مَاۤ اٰتٰٮهُمُ اللّٰهُ وَرَسُوۡلُهٗ ۙ
وَقَالُوۡا حَسۡبُنَا اللّٰهُ سَيُؤۡتِيۡنَا اللّٰهُ مِنۡ فَضۡلِهٖ
وَرَسُوۡلُهٗۤ ۙ اِنَّاۤ اِلَى اللّٰهِ رٰغِبُوۡنَ ﴿59﴾ ع 7 17 13
اِنَّمَا الصَّدَقٰتُ لِلۡفُقَرَآءِ وَالۡمَسٰكِيۡنِ وَالۡعٰمِلِيۡنَ
عَلَيۡهَا وَالۡمُؤَلَّفَةِ قُلُوۡبُهُمۡ وَفِى الرِّقَابِ
وَالۡغٰرِمِيۡنَ وَفِىۡ سَبِيۡلِ اللّٰهِ وَابۡنِ السَّبِيۡلِ ؕ
فَرِيۡضَةً مِّنَ اللّٰهِ ؕ وَاللّٰهُ عَلِيۡمٌ حَكِيۡمٌ ﴿60﴾

(55) వారి సంపదలనూ, వారి సంతానాన్ని చూసి మోసపోవద్దు. అల్లాహ్ మాత్రం వీటిద్వారా వారిని ప్రాపంచిక జీవితంలో శిక్షించాలనీ, వారు ప్రాణత్యాగం చేసినా తిరస్కార స్థితిలోనే చెయ్యాలని కోరుతున్నాడు. (56) వారు అల్లాహ్‌పై మాటి మాటికీ ప్రమాణం చేసి మేము మీ వారమే అని అంటారు. వాస్తవం ఏమిటంటే వారు ఎంతమాత్రం మీ వారు కాదు. అసలు వారు పిరికిపందలు. (57) ఒకవేళ వారికి ఏదైనా ఆశ్రయం గానీ, గుహగానీ, తల దాచుకునే చోటుగానీ దొరికితే వెంటనే పరిగెత్తి అందులో దాక్కుంటారు. (58) వారిలో కొందరు జకాత్ పంపిణీ విషయంలో నీపై ఆరోపణలు చేస్తారు. ఒకవేళ ఈ నిధుల నుండి వారికి ఏదైనా ఇస్తే సంతోషిస్తారు. ఇవ్వకపోతే ఆగ్రహిస్తారు. (59) అల్లాహ్, ఆయన ప్రవక్త వారికి ఇచ్చిన దానితో తృప్తిపడి ఇలా అని ఉంటే ఎంత బాగుండేది: “మాకు అల్లాహ్ చాలు. ఆయన తన అనుగ్రహంతో మాకు ఇంకా చాలా ఇస్తాడు. ఆయన ప్రవక్త కూడా మాపై దయ చూపుతాడు. మా దృష్టి అల్లాహ్ వైపు మాత్రమే ఉంది.” (60) వాస్తవానికి ఈ జకాత్ నిధులు కేవలం నిరుపేదలకు, అక్కరగలవారికి, జకాత్ సేవకులకు, ఇంకా ప్రోత్సాహకాలుగా ఇవ్వటానికి, బానిసల విముక్తికి, ఋణగ్రస్తుల సహాయానికీ, దైవమార్గంలో, బాటసారుల ఆతిథ్యానికి వినియోగించుట కొరకు, ఇవి అల్లాహ్ తరఫు నుండి నిర్ణయించబడిన నిధులు, అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేకవంతుడూను.

46 – 60 వాక్యాల వివరణ : వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో కపటాచారులు అనేక కారణాలు చూపించి యుద్ధంలో పాల్గొనేవారు కారని ప్రస్తావించబడింది. కపటాచారుల నెపములను కారణాలను స్వీకరించవద్దని హెచ్చరించబడింది. ఎందుకంటే సత్యమైన విశ్వాసి కారణాలు చూపించి యుద్ధానికి దూరం కాడు. యుద్ధంలో పాల్గొనటానికి అధిక ప్రాధాన్యతనిస్తాడు. కపటాచారి కారణాలు చూపి యుద్ధానికి దూరంగా ఉంటాడు. ఇప్పుడు ఈ వాక్యాల్లో కపటాచారులు మీ వెంట రాకపోవటమే మంచిదని, ఒకవేళ మీ వెంట యుద్ధానికి వస్తే ముస్లిములను విభేదాలకు ఉపద్రవాలకు గురిచేసే వారని అల్లాహ్ ముస్లిములను ఓదార్చటం జరిగింది.

وَمِنۡهُمُ الَّذِيۡنَ يُؤۡذُوۡنَ النَّبِىَّ وَيَقُوۡلُوۡنَ هُوَ اُذُنٌ ؕ قُلۡ اُذُنُ خَيۡرٍ لَّـكُمۡ يُؤۡمِنُ بِاللّٰهِ وَيُؤۡمِنُ لِلۡمُؤۡمِنِيۡنَ وَرَحۡمَةٌ لِّلَّذِيۡنَ اٰمَنُوۡا مِنۡكُمۡ ؕ وَالَّذِيۡنَ يُؤۡذُوۡنَ رَسُوۡلَ اللّٰهِ لَهُمۡ عَذَابٌ اَلِيۡمٌ ﴿61﴾

(61) వారిలో కొందరు ప్రవక్తను నొప్పించేవారున్నారు. "ఈయన చెప్పుడు మాటలు వినేవాడు" అని వారు అంటారు. ఇలా అనండి : "ఆయన మీ మేలు కొరకే అలా చేసాడు. ఆయన అల్లాహ్‌ను విశ్వసిస్తాడు. విశ్వసించిన వారిని నమ్ముతాడు. మీలో విశ్వాసుల కొరకు కారుణ్యమూర్తి. అల్లాహ్ ప్రవక్తను నొప్పించే వారికి వ్యధాభరితమైన శిక్ష పడుతుంది.

يَحۡلِفُوۡنَ بِاللّٰهِ لَـكُمۡ لِيُرۡضُوۡكُمۡ‌ ۚ وَاللّٰهُ وَرَسُوۡلُهٗۤ اَحَقُّ اَنۡ يُّرۡضُوۡهُ اِنۡ كَانُوۡا مُؤۡمِنِيۡنَ ﴿62﴾

(62) వారు మిమ్మల్ని సంతోషపరచుటకు మీ ముందు ప్రమాణాలు చేస్తారు. వాస్తవంగా వారు విశ్వాసులే అయితే అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ, సంతోషపెట్టటానికే వారు ప్రాధాన్యత నివ్వాలి. ఎందుకంటే వారే దీనికి ఎక్కువ హక్కుదారులు.

47, 48 వాక్యాల వివరణ : ఈ వాక్యాల్లో – తమరు మదీనా వచ్చినప్పటి నుంచి ఈ కపటులు మీకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారు. ఇంకా మీ వ్యవహారాలను పాడు చేయటానికి ప్రయత్నిస్తున్నారు. చివరకు బద్ర్ యుద్ధంలో అల్లాహ్ మీకు విజయం ప్రసాదించాడు. అయితే ఇది కపటులకు ఎంతమాత్రం ఇష్టం లేదు. ఇదేవిధంగా ఉహుద్ యుద్ధ సందర్భంలో కూడా వీళ్ళు దారి మధ్యలోనే తిరిగి వచ్చి అనేక సమస్యలు సృష్టించారు. ఆ తరువాత కూడా అనేక విధాలుగా ఆటంకాలు కల్పించారు. చివరికి మక్కాను జయించడం జరిగింది. చాలామంది అరబ్బులు ఇస్లాం స్వీకరించారు. (అహ్సనుల్ బయాన్)

49వ వాక్యం వివరణ : "నన్ను పరీక్షలో పడవెయ్యకండి" – అంటే నన్ను అనుమతించకపోతే, అనుమతి లేకుండా ఆగి ఉండటం మహా పాపమౌతుంది. అంటే నన్ను పాపాలకు గురిచేయకండి, నన్ను సంకటానికి లోను చెయ్యకండి. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్). అనుమతి కోసం వారు అవలంబించిన పద్ధతే అనుచితమైనది. ఇంతకన్నా సంకటం ఇంకేముంటుంది?

52వ వాక్యం వివరణ : మాకు రెండిట్లో ఏదో ఒక లాభం కలుగుతుంది. విజయం సాధించి శత్రువును ఓడిస్తాం లేదా వీర మరణము లభిస్తుంది. ఈ రెండూ మాకు శుభాలే.

58, 59 వాక్యాల వివరణ : బుఖారీ, ముస్లిమ్‌లలో అబూ సయీద్ ఖుద్రీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – "ప్రవక్త (స) యుద్ధ ధనాన్ని పంచి పెడుతున్నప్పుడు మేము అతని వద్ద ఉన్నాం. బనీ తమీమ్‌కి చెందిన ఒక వ్యక్తి వచ్చి, 'ఓ ప్రవక్తా! న్యాయంగా వ్యవహరించండి' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) "నాశనంగాను! నేను న్యాయంగా వ్యవహరించకపోతే మరెవరు వ్యవహరిస్తారు" అని సమాధానం ఇచ్చారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 3341). ఆ వెంటనే ఈ వాక్యం అవతరించింది. "వారు భూలోక కాంక్ష మరియు కపటత్వం ఫలితంగానే ఈ విధంగా ఆలోచిస్తున్నారు. ఒకవేళ అతను సత్యమైన విశ్వాసే అయితే ప్రవక్త (స) పంపకంపై సంతోషపడేవాడు. ఇంకా అల్లాహ్‌యే మాకు చాలు అని అనేవాడు. మరియు అల్లాహ్ తన కృపవలన ఇంకా అధికంగా ప్రసాదించేవాడు" అని అల్లాహ్ సెలవిచ్చాడు. (తైసీరుర్రహ్మాన్)

(63) అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ ఎదుర్కొనేవాడి కొరకు నరకాగ్ని ఉందనీ, అందులో కలకాలం ఉంటాడని, వారికి తెలియదా? ఇది ఒక ఘోరమైన అవమానం. (64) వారి హృదయాలలో ఉన్న రహస్యాలను బహిర్గతం చేసే సూరా ఏదైనా ముస్లిములపై అవతరిస్తుందేమోనని ఈ కపటులు భయపడుతున్నారు. ప్రవక్తా! వారితో ఇలా అనండి: “ఎగతాళి చెయ్యండి. మీరు భయపడుతూ ఉన్న ఆ విషయాన్నే అల్లాహ్ బహిర్గతం చేయబోతున్నాడు.”

(65) ఒకవేళ నీవు వారిని, ఏ విషయం గురించి అని ప్రశ్నిస్తే, మేము సరదాగా వేళాకోళంగా మాట్లాడుకుంటున్నాము అని వెంటనే సమాధాన మిస్తారు. ఇలా అను : “అల్లాహ్‌తో ఆయన ఆయత్‌లతో, ఆయన ప్రవక్తతోనా మీ వేళాకోళం? (66) ఇక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్పడ్డారు. ఒకవేళ మేము మీలో ఒక వర్గాన్ని క్షమించినా, ఇంకో వర్గాన్ని మాత్రం తప్పకుండా శిక్షిస్తాము. ఎందుకంటే వారు నేరస్తులు. (67) కపటులైన పురుషులూ, కపటులైన స్త్రీలూ అందరూ ఒకే కోవకు చెందినవారు. వీరు చెడును ఆజ్ఞాపిస్తారు. మంచి నుండి వారిస్తారు. ఇంకా తమ చేతులను మంచి నుండి ఆపుతారు. వారు అల్లాహ్‌ను మరిచిపోయారు. కనుక అల్లాహ్ కూడా వారిని మరచిపోయాడు. నిస్సందేహంగా ఈ కపటులే ద్రోహులు.

(68) కపటులైన పురుషులకూ, స్త్రీలకూ, అవిశ్వాసులకూ అల్లాహ్ నరకాగ్ని వాగ్దానం చేసాడు. వారు కలకాలం అందులో ఉంటారు. అదే వారికి సరైనది. వారిపై అల్లాహ్ శాపం పడింది. వారికి శాశ్వతమైన శిక్ష కలదు.

اَلَمْ يَعْلَمُوْٓا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاَنَّ لَهٗ
نَارَ جَهَنَّمَ خَالِدًا فِيْهَا ؕ ذٰلِكَ الْخِزْيُ
الْعَظِيْمُ ﴿63﴾

يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ سُوْرَةٌ
تُنَبِّئُهُمْ بِمَا فِيْ قُلُوْبِهِمْ ؕ قُلِ اسْتَهْزِءُوْا ۚ اِنَّ
اللّٰهَ مُخْرِجٌ مَّا تَحْذَرُوْنَ ﴿64﴾

وَلَئِنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ اِنَّمَا كُنَّا نَخُوْضُ
وَنَلْعَبُ ؕ قُلْ اَبِاللّٰهِ وَاٰيٰتِهٖ وَرَسُوْلِهٖ كُنْتُمْ
تَسْتَهْزِءُوْنَ ﴿65﴾

لَا تَعْتَذِرُوْا قَدْ كَفَرْتُمْ بَعْدَ اِيْمَانِكُمْ ؕ اِنْ
نَّعْفُ عَنْ طَآئِفَةٍ مِّنْكُمْ نُعَذِّبْ طَآئِفَةًۢ بِاَنَّهُمْ
كَانُوْا مُجْرِمِيْنَ ﴿66﴾ ع 8 7 14

اَلْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ بَعْضُهُمْ مِّنْۢ بَعْضٍ ۘ
يَاْمُرُوْنَ بِالْمُنْكَرِ وَيَنْهَوْنَ عَنِ الْمَعْرُوْفِ
وَيَقْبِضُوْنَ اَيْدِيَهُمْ ؕ نَسُوا اللّٰهَ فَنَسِيَهُمْ ؕ اِنَّ
الْمُنٰفِقِيْنَ هُمُ الْفٰسِقُوْنَ ﴿67﴾

وَعَدَ اللّٰهُ الْمُنٰفِقِيْنَ وَالْمُنٰفِقٰتِ وَالْكُفَّارَ نَارَ
جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ؕ هِيَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ
اللّٰهُ ۚ وَلَهُمْ عَذَابٌ مُّقِيْمٌ ﴿68﴾

كَالَّذِيْنَ مِنْ قَبْلِكُمْ كَانُوْٓا اَشَدَّ مِنْكُمْ قُوَّةً
وَّاَكْثَرَ اَمْوَالًا وَّاَوْلَادًا ؕ فَاسْتَمْتَعُوْا بِخَلَاقِهِمْ
فَاسْتَمْتَعْتُمْ بِخَلَاقِكُمْ كَمَا اسْتَمْتَعَ الَّذِيْنَ
مِنْ قَبْلِكُمْ بِخَلَاقِهِمْ وَخُضْتُمْ كَالَّذِيْ
خَاضُوْا ؕ اُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِي الدُّنْيَا
وَالْاٰخِرَةِ ۚ وَاُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿69﴾
اَلَمْ يَاْتِهِمْ نَبَاُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ قَوْمِ نُوْحٍ
وَّعَادٍ وَّثَمُوْدَ ۙ وَقَوْمِ اِبْرٰهِيْمَ وَاَصْحٰبِ مَدْيَنَ
وَالْمُؤْتَفِكٰتِ ؕ اَتَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ۚ فَمَا
كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ
يَظْلِمُوْنَ ﴿70﴾

وَالْمُؤْمِنُوْنَ وَالْمُؤْمِنٰتُ بَعْضُهُمْ اَوْلِيَآءُ
بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ
الْمُنْكَرِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ
وَيُطِيْعُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ اُولٰٓئِكَ سَيَرْحَمُهُمُ
اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿71﴾
وَعَدَ اللّٰهُ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَمَسٰكِنَ طَيِّبَةً
فِيْ جَنّٰتِ عَدْنٍ ؕ وَرِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ ؕ ذٰلِكَ
هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿72﴾ ع 9 6 15

(69) మీరు కూడా మీ పూర్వీకుల వంటివారే. వారు మీ కంటే మహా బలవంతులు, అధికసంపద, అధిక సంతానం కలిగి ఉండేవారు. వారు తమ వంతు సుఖాలను అనుభవించారు. మీరు కూడా మీ వంతు సుఖాలను వారు అనుభవించినట్లే అనుభవించారు. ఇంకా వారు పాల్పడినట్లే వాదోపవాదాలకు మీరూ పాల్పడ్డారు. వారు చేసినవన్నీ ఇహపరలోకాల్లో వ్యర్థమయ్యాయి. వీరే నష్టానికి గురి అయ్యేవారు. (70) వీరికి తమ పూర్వీకుల గాథ అందలేదా? నూహ్ జాతి ప్రజలు, ఆద్, సమూద్ జాతి ప్రజలు, ఇబ్రాహీమ్ జాతి ప్రజలు, మద్‌యన్ ప్రజలు, తలక్రిందులు చేయబడిన పట్టణాలు? వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకువచ్చారు. అయితే అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు. వారే తమకు తాము అన్యాయం చేసుకున్నారు. (71) విశ్వాసులైన పురుషులూ, స్త్రీలూ వీరందరూ పరస్పరం సహచరులు. వీరు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడును నిరోధిస్తారు. నమాజును స్థాపిస్తారు, జకాత్‌ను చెల్లిస్తారు, అల్లాహ్ పట్ల ఆయన ప్రవక్త పట్ల విధేయత చూపుతారు. వీరిపైనే అల్లాహ్ తన కారుణ్యాన్ని కురిపిస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్ అందరికంటే మహా శక్తిమంతుడు, వివేకవంతుడూను.

(72) విశ్వాసులైన పురుషులకూ, స్త్రీలకూ క్రింద కాలువలు ప్రవహించే తోటలను ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేసాడు. వారు వాటిలో శాశ్వతంగా ఉంటారు. నిత్యం కళకళలాడే ఉద్యానవనాలలో పరిశుద్ధమైన నివాసాలు వారి కొరకు ఉంటాయి. ఇంకా అన్నింటికీ మించిన అల్లాహ్ ప్రసన్నత వారికి లభిస్తుంది. ఇదే గొప్ప సాఫల్యం.

يَٰٓأَيُّهَا ٱلنَّبِيُّ جَٰهِدِ ٱلْكُفَّارَ وَٱلْمُنَٰفِقِينَ وَٱغْلُظْ
عَلَيْهِمْ ۚ وَمَأْوَىٰهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ
ٱلْمَصِيرُ ﴿73﴾

يَحْلِفُونَ بِٱللَّهِ مَا قَالُوا۟ وَلَقَدْ قَالُوا۟ كَلِمَةَ
ٱلْكُفْرِ وَكَفَرُوا۟ بَعْدَ إِسْلَٰمِهِمْ وَهَمُّوا۟ بِمَا لَمْ
يَنَالُوا۟ ۚ وَمَا نَقَمُوٓا۟ إِلَّآ أَنْ أَغْنَىٰهُمُ ٱللَّهُ
وَرَسُولُهُۥ مِن فَضْلِهِۦ ۚ فَإِن يَتُوبُوا۟ يَكُ خَيْرًا
لَّهُمْ ۖ وَإِن يَتَوَلَّوْا۟ يُعَذِّبْهُمُ ٱللَّهُ عَذَابًا أَلِيمًا فِى
ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ ۚ وَمَا لَهُمْ فِى ٱلْأَرْضِ مِن وَلِىٍّ
وَلَا نَصِيرٍ ﴿74﴾

(73) ఓ ప్రవక్తా! అవిశ్వాసులతో కపటులతో పోరాడుతూ ఉండు. వారితో కఠినంగా వ్యవహరించు. వారి నివాస స్థలం నరకమే. అది మహా చెడ్డ నివాస స్థలం. (74) మేము అలా అనలేదని వారు అల్లాహ్‌పై ప్రమాణంచేసి అంటారు. వాస్తవానికి వారు పలికింది అవిశ్వాసపు పలుకు. వారు ఇస్లామ్ స్వీకరించిన తరువాత అవిశ్వాసానికి పాల్పడ్డారు. వారు అనుకున్నదాన్ని పొందలేక పోయారు. అల్లాహ్, ఆయన ప్రవక్తా తమ అనుగ్రహంతో వారిని సంపన్నులుగా చేసారనేకదా వారు ఆగ్రహిస్తున్నారు. ఇకనయినా వారు తమ వైఖరి మానుకుంటే అది వారికే మంచిది. ఒకవేళ మానుకోకపోతే అల్లాహ్ వారిని ఉభయ లోకాల్లో అత్యంత కఠినంగా శిక్షిస్తాడు. భూమిలో వారిని సమర్థించేవాడూ, వారికి సహాయం చేసేవాడూ ఎవడూ ఉండడు.

61 – 74 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో కపటుల దురాలోచనలు, కుట్రలు, అల్లర్లు ప్రస్తావించబడ్డాయి. ఇప్పుడు ఈ వాక్యాల్లో వారి ఇతర చెడు గుణాలు కూడా ప్రస్తావించబడుతున్నాయి. ఉదా : ప్రవక్త (స) గురించి "ఆయన మా గురించి ఎవరు ఏం చెప్పినా వింటారు" అని అనేవారు. మంచిని అడ్డుకునేవారు. చెడులను ప్రోత్సహించేవారు.

ఇంకా అల్లాహ్ వాక్యాల పట్ల అపహాస్యం చేసేవారు. అసత్య అస్త్రాలు సంధించేవారు. అల్లాహ్ విశ్వాసుల, కపటుల గుణాలను ప్రస్తావించి విశ్వాసులు ఎలా ఉంటారు? కపటులు ఎలా ఉంటారు? అని వివరంగా పోల్చిచెప్పాడు. విశ్వాసులు పరస్పరం సానుభూతి కలిగి ఉంటారు. మంచిని ఆదేశిస్తారు. చెడును నివారిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. కాని కపటులు తద్భిన్నంగా ఉంటారు.

61 – 74 వాక్యాల వివరణ : 61వ వాక్యంలో కపటుల గురించి ప్రస్తావించబడింది. ప్రవక్త (స)కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ ముహమ్మద్ (స) వట్టి అమాయకుడని, ముందు చూపులేని వ్యక్తని, ప్రతి ఒక్కరి మాట నమ్ముతారని ప్రచారం చేయసాగారు. మేము ఆయన ముందు ప్రమాణం చేస్తే మా మాటను కూడా నమ్మేస్తారు. అప్పుడు అల్లాహ్ వారి మాటలను ఖండిస్తూ ఇలా అన్నాడు – ప్రవక్త (స) ముస్లిములకు లాభం చేకూర్చే విషయాలను మాత్రమే వింటారు. ఎందుకంటే ఆయన (స) మృదు మనస్కులు. అల్లాహ్‌ను విశ్వసిస్తారు. విశ్వాసులకు సత్యవంతులకు లాభం చేకూర్చే విషయాలను మాత్రమే నమ్మేవారు. ఆ తరువాత ఎవరు తమ ప్రగల్భాల ద్వారా ప్రవక్త (స)ను హింసిస్తారో వారికి వ్యధాభరితమైన శిక్ష ఉందని ఆదేశించాడు.

https://teluguislam.net/quran/

65వ వాక్యంలో – కపటులు అల్లాహ్ వాక్యాల పట్ల, ముస్లిముల పట్ల హాస్యంగా ప్రవర్తించేవారు. చివరికి ప్రవక్త (స) గురించి కూడా అసభ్యంగా ప్రవర్తించేవారు. ఈ విషయం ముస్లిములకు ఇంకా ప్రవక్త (స)కు తెలిసిపోయేది. కాని వారిని ప్రశ్నించినపుడు మేము పరస్పరం హాస్యాలాడుకుంటున్నామని అనేవారు. హాస్యానికి మీకు అల్లాహ్, ఆయన వాక్యాలు, అతని ప్రవక్త మాత్రమే దొరికారా? అని ప్రశ్నించడం జరిగింది. పరస్పరం, హాస్యమే ఉద్దేశం అయితే అల్లాహ్, ఆయన వాక్యాలు, ఆయన ప్రవక్త గురించి చర్చించటం దేనికి? ఇవన్నీ మీ నీచచేష్టల మరియు కపటత్వం మరియు మా వాక్యాల మా ప్రవక్త వ్యతిరేకత ఫలితమే.

66వ వాక్యంలో – మీరు కపట విశ్వాసం ప్రదర్శిస్తున్నారని, అల్లాహ్, ఆయన ప్రవక్త గురించి వేళాకోళం తరువాత మీ విశ్వాసానికీ ఎలాంటి స్థానమూ లేదని, దాని వల్ల బహిరంగంగా మీరు ముస్లిములుగా పరిగణింపబడేవారని ఇప్పుడు దానిక్కూడా ఎలాంటి అవకాశం లేదని హెచ్చరించబడింది.

అంటే తాము చేసిన తప్పును తెలుసుకున్నారు, పశ్చాత్తాపం చెందినవారు, ఇస్లాం స్వీకరించినవారు. ఇంకా వారిలో కొందరు పశ్చాత్తాప భాగ్యం పొందనివారు. అవిశ్వాసం, కపటత్వంపై స్థిరంగా ఉన్నవారు. వీరిని నేరస్థులుగా పరిగణించి వారి శిక్ష గురించి పేర్కొనబడింది.

67వ వాక్యంలో – స్త్రీలయినా పురుషులయినా కపటులందరినీ ఖండించడం జరిగింది. అవిశ్వాసంలో కపటత్వంలో వీరందరూ సమానులే. వీరి గుణాలు విశ్వాసుల గుణాలకు వ్యతిరేకంగా ఉంటాయి. వీరు చెడును ఆదేశిస్తారు. మంచి నుండి వారిస్తారు. సానుభూతి, జిహాద్ ఇంకా తదితర సత్కార్యాల్లో ఖర్చు చేయరు. ఇంకా వీరు దైవధ్యానం నుండి కూడా దూరంగా ఉంటారు. ఈ కారణంగానే అల్లాహ్ కూడా వారిని మరచిపోయాడు. తన కారుణ్యానికి దూరం చేసాడు. (తైసీరుర్రహ్మాన్)

70వ వాక్యంలో ప్రవక్తలను తిరస్కరించే కపటులను మీలాంటి మీ పూర్వీకులను గుణపాఠం నేర్చుకునే ఉద్దేశంతో చూడండని బోధించబడింది. వారు కూడా ప్రవక్తలను తిరస్కరించారు. నూహ్ జాతిని చూడండి – వారు తిరస్కరించినందుకు వారి పర్యవసానం ఏమైందో ఒక సామాన్య తుఫాన్ వచ్చింది. అందులో భూమిపై ఉన్న ప్రాణులన్నీ కొట్టుకుపోయాయి. కాని నూహ్‌తో పాటు అతని ఓడలో ఉన్నవారందరూ రక్షించబడ్డారు. ఆద్ జాతిపై భయంకరమైన సుడిగాలి వచ్చింది. దాని వల్ల అందరూ నాశనమయ్యారు. సమూద్ జాతిని ఒక భయంకరమైన కేక ద్వారా నాశనం చేయడం జరిగింది. ఇంకా నమ్రూద్ ఇబ్రాహీమ్ (అ)ని తిరస్కరించినప్పుడు అల్లాహ్ ఇబ్రాహీమ్ (అ)కు అగోచరంగా సహాయం చేసాడు. అద్భుతమైన మహిమలను ప్రసాదించాడు. ఇంకా నమ్రూద్‌ని నాశనం చేసాడు. ఇంకా మద్‌యన్ వారు భయంకర ప్రకంపనల ద్వారా నాశనమయ్యారు. లూత్ జాతి పట్టణాలు తిరగవేయబడ్డాయి.

మోతఫికాత్ అంటే లూత్ జాతి అని అర్థం. ఈ జాతి లూత్ (అ)ని తిరస్కరించింది, ఇంకా అశ్లీల, అసభ్య కార్యాలకు పాల్పడింది. అంతకుముందు ఎవరూ ఇలాంటి పాపకార్యాలకు పాల్పడలేదు. అప్పుడు అల్లాహ్ వారిని నాశనం చేసాడు. ఇంకా ఇలా ఆదేశించాడు : "ఈ జాతుల వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన ఆధారాలు, సూచనలు తీసుకుని వచ్చారు. కాని వారు అతన్ని తిరస్కరించారు. చివరకు అల్లాహ్ వారిని శిక్షించాడు. వారిని శిక్షించి అల్లాహ్ వారికి అన్యాయం చేయలేదు. ఎందుకంటే శిక్షకు ముందు తన బాధ్యతను అన్ని విధాలా నిర్వర్తిస్తూ ప్రవక్తను పంపాడు. గ్రంథాన్ని అవతరింపజేశాడు. వారి అనుమానాలను తీర్చాడు. వారు చేసిన పాపాలకు ఫలితంగా తమ్ముతాము శిక్షకు అర్హులుగా చేసుకున్నారు. అల్లాహ్ ఎవరినీ హింసించడు. కాని మానవుడు పాపాలు చేసి తనను తాను శిక్షకు గురిచేసుకుంటాడు.

| | |
|---|---|
| (75) ఒకవేళ ఆయన గనుక అనుగ్రహించి మాకు ప్రసాదిస్తే మేము దానం చేస్తాము. సజ్జనులమై ఉంటాము అని అల్లాహ్‌పై ప్రమాణం చేసినవారు కూడా కొందరు ఉన్నారు. | وَمِنۡهُمۡ مَّنۡ عٰهَدَ اللّٰهَ لَٮِٕنۡ اٰتٰٮنَا مِنۡ فَضۡلِهٖ لَنَصَّدَّقَنَّ وَلَنَكُوۡنَنَّ مِنَ الصّٰلِحِيۡنَ ﴿75﴾ |

71వ వాక్యంలో ముస్లిముల సద్గుణాల గురించి చర్చించడం జరిగింది. మొదటి గుణం వారు పరస్పరం మిత్రులు, సహాయకులు, సానుభూతిపరులు. ఒక హదీసులో ఈ విధంగా ఉంది :

“విశ్వాసులు పరస్పరం గోడ వంటివారు. ఒక ఇటుక ఇంకో ఇటుకకు దృఢత్వాన్ని ఇస్తుంది.” (సహీహ్ బుఖారీ – హ.నెం.2266). ఇంకో హదీసులో ఇలా ఉంది : “విశ్వాసులంతా ప్రేమానురాగాల, దయాదాక్షిణ్యాల దృష్ట్యా ఒకే శరీరం వంటివారు. ఆ శరీరంలోని ఒక అవయవానికి బాధకలిగితే శరీరమంతా బాధకు గురవుతుంది.” (సహీహ్ బుఖారీ – హ.నెం.5552). విశ్వాసుల రెండో సుగుణం ఏమిటంటే వారు మంచిని ఆదేశిస్తారు. మరియు చెడును నివారిస్తారు. నమాజును స్థాపిస్తారు. జకాతు చెల్లిస్తారు. అన్ని వ్యవహారాల్లోనూ అల్లాహ్, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. అల్లాహ్ ఇలాంటి వారి కొరకు గొప్ప బహుమానం గురించి వాగ్దానం చేసాడు. ఒక హదీసులో ఇలా ఉంది : “స్వర్గవాసులకు స్వర్గ అనుగ్రహాలన్నిటిలో గొప్ప అనుగ్రహం అయిన దైవ ప్రసన్నత లభిస్తుంది.” (సహీహ్ బుఖారీ – హ.నెం.6067)

73వ వాక్యంలో అవిశ్వాసులతో, కపటులతో యుద్ధం చేయమని ఆదేశించబడింది. అయితే అవిశ్వాసులతో యుద్ధం చేయడం చాలా సులువు. కాని కపటులు కలిమాను పఠించి ముస్లిముల్లో కలిసి ఉంటారు. వీరితో తలపడ్డం అంత సులువైన పని కాదు. అందువల్ల వీరు నేరాలు చేసినప్పుడల్లా ఇస్లామీయ శిక్షను విధించడమే సరైన మార్గం. ఈ వాక్యం తబూక్ యుద్ధానంతరం అవతరించింది. ప్రవక్త (స) సున్నిత స్వభావులవటం చేత ఒక్కోసారి సందర్భాన్నిబట్టి సున్నితంగా ప్రవర్తించేవారు. కాని తబూక్ యుద్ధానంతరం ఇస్లామీయ రాజ్యస్థాపన జరిగిన తరువాత వారితో కఠినంగా ప్రవర్తించమని ఆదేశించబడింది.

74వ వాక్యంలో అవిశ్వాస వచనం అని ఉంది. వాస్తవంగా ఇలాంటి అవిశ్వాస వచనాలు కపటులు ఎన్నో పలికారు. వివరాలకు (7–8–63) చూడండి.

జైద్ బిన్ అర్ఖమ్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : తబూక్ యుద్ధంలో నేను అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్‌ని ఇలా అంటూ ఉండగా విన్నాను, “ఓ అన్సారుల్లారా! ప్రవక్త వద్ద ఉన్న ముహాజిర్లకు ఖర్చుకు ఏమీ ఇవ్వకండి. వారంతట వారు ప్రవక్తను వదలి చిందరవందర అయిపోతారు. ఇంకా మనం యుద్ధానంతరం మదీనా చేరితే “గౌరవనీయులు’, ‘నీచులను’ వెళ్ళగొడ్తారు” అని ప్రేలాడు. నేను ఈ విషయాన్ని మా చిన్నాన్న లేక ఉమర్ (రజి)తో చెప్పాను. వారు ఈ విషయాన్ని ప్రవక్త (స)కు తెలియజేసారు. అప్పుడు ప్రవక్త (స) అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్‌ని అతని అనుచరులను పిలిపించి, విచారణ జరిపారు. అలా అనలేదని వారు ప్రమాణాలు చేయసాగారు. అప్పుడు ప్రవక్త (స) నన్ను అబద్ధం పలికినవాడుగా, వాడిని సత్యం పలికినవాడిగా భావించారు. నేను చాలా బాధపడ్డాను. నేను ఇంట్లో కూర్చున్నాను. మా చిన్నాన్న నన్ను ‘ఎంత పని చేసావు. ప్రవక్త (స) నన్ను అసత్యవాదిగా భావించారు. నీ పట్ల అయిష్టత వ్యక్తం చేసారు’ అని అన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. అప్పుడు ప్రవక్త (స) నన్ను పిలిపించారు. సూరె మునాఫిఖూన్ పఠించి వినిపించారు. ఇంకా ఇలా అన్నారు : “ఓ జైద్! నిన్ను అల్లాహ్ సత్యవంతుడుగా తీర్మానించాడు.” (సహీహ్ బుఖారీ – హ.నెం.4520)

(76) కాని అల్లాహ్ తన అనుగ్రహం వల్ల వారికి ప్రసాదించినపుడు వారు పిసినారులుగా ప్రవర్తించారు. ప్రమాణ భంగం చేసారు. (77) వారు అల్లాహ్ ఎడల చేసిన ప్రమాణ భంగం కారణంగా, వారు చెబుతూ వచ్చిన అబద్ధం కారణంగా, అల్లాహ్ వారి హృదయాలలో వారు ఆయన్ని కలుసుకునే దినం వరకు కాపట్యాన్ని నాటాడు. (78) అల్లాహ్‌కు వారి రహస్యాలూ, వారి కుట్రలూ సయితం తెలుసునని వారికి తెలియదా? నిస్సందేహంగా అల్లాహ్ సమస్త అగోచర విషయాలు తెలిసినవాడు. (79) సంతోషంగా, తమ ఇష్టపూర్వకంగా విశ్వాసులు చేసే దానధర్మాలను గురించి అపహాస్యం చేస్తూ ఉంటారు. తమ కష్టార్జితం తప్ప మరేమీ లేని వారిని హేళన చేస్తారు. అల్లాహ్ వారిని హేళన చేస్తున్నాడు. వారికి వ్యధాభరితమైన శిక్ష ఉంది. (80) (ఓ ప్రవక్తా!) నీవు వారి కొరకు క్షమాపణ కోసం విన్నవించుకున్నా విన్నవించుకోకపోయినా ఒకటే. ఒకవేళ నీవు వారికొరకు డెబ్భైసార్లు క్షమాపణ కోరినా అల్లాహ్ వారిని ఎంతమాత్రం క్షమించడు. ఎందుకంటే, వారు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ తిరస్కరించారు. అల్లాహ్ దుర్మార్గులకు రుజుమార్గం చూపడు. (81) వెనుక ఉండిపోవటానికి అనుమతించబడినవారు, అల్లాహ్ ప్రవక్తతో వెళ్ళనందుకు, ఇంటివద్దనే ఉండిపోయినందుకు సంతోషించారు. అల్లాహ్ మార్గంలో తమ ధన ప్రాణాలకు తెగించి పోరాడేందుకు వారు ఇష్టపడలేదు. వారిలా అన్నారు : “ఈ ఎండలో వెళ్ళకండి.” ఇలా అను : “నరకాగ్ని దీనికంటే ఎంతో వేడిగా ఉంటుంది. వీరు అర్థం చేసుకుంటే ఎంత బాగుండేది. (82) ఇప్పుడు వారు తక్కువగా నవ్వాలి, ఎక్కువగా ఏడ్వాలి. ఎందుకంటే వారు సంపాదించిన దానికి ప్రతిఫలం ఇలాంటిదే గనుక.

فَلَمَّآ اٰتٰىهُمْ مِّنْ فَضْلِهٖ بَخِلُوْا بِهٖ وَتَوَلَّوْا وَّهُمْ
مُّعْرِضُوْنَ﴿76﴾
فَاَعْقَبَهُمْ نِفَاقًا فِیْ قُلُوْبِهِمْ اِلٰى يَوْمِ يَلْقَوْنَهٗ
بِمَآ اَخْلَفُوا اللّٰهَ مَا وَعَدُوْهُ وَبِمَا كَانُوْا
يَكْذِبُوْنَ﴿77﴾
اَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَعْلَمُ سِرَّهُمْ وَنَجْوٰىهُمْ
وَاَنَّ اللّٰهَ عَلَّامُ الْغُيُوْبِ ۚ﴿78﴾
اَلَّذِيْنَ يَلْمِزُوْنَ الْمُطَّوِّعِيْنَ مِنَ الْمُؤْمِنِيْنَ فِی
الصَّدَقٰتِ وَالَّذِيْنَ لَا يَجِدُوْنَ اِلَّا جُهْدَهُمْ
فَيَسْخَرُوْنَ مِنْهُمْ ؕ سَخِرَ اللّٰهُ مِنْهُمْ ۫ وَلَهُمْ
عَذَابٌ اَلِيْمٌ﴿79﴾
اِسْتَغْفِرْ لَهُمْ اَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ ؕ اِنْ تَسْتَغْفِرْ
لَهُمْ سَبْعِيْنَ مَرَّةً فَلَنْ يَّغْفِرَ اللّٰهُ لَهُمْ ؕ ذٰلِكَ
بِاَنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ؕ وَاللّٰهُ لَا يَهْدِی
الْقَوْمَ الْفٰسِقِيْنَ ۧ﴿80﴾ ع 10 8 16
فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ
وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِیْ
سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِی الْحَرِّ ؕ قُلْ نَارُ
جَهَنَّمَ اَشَدُّ حَرًّا ؕ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ﴿81﴾
فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَآءًۢ بِمَا
كَانُوْا يَكْسِبُوْنَ﴿82﴾

(83) ఒకవేళ అల్లాహ్ వారి మధ్యకు నిన్ను తిరిగి తీసుకువెళితే వారిలో ఎవరైనా పోరాటం కొరకు బయలుదేరటానికి నిన్ను అనుమతి కోరితే, వారితో ఇలా చెప్పు : “ఇక ఎంతమాత్రం మీరు నాతో రాలేరు. నా వైపు ఉండి ఏ శత్రువుతోనూ పోరాడలేరు. మీరు మొదటిసారి కూర్చుండి పోవటానికే ఇష్టపడ్డారు. ఇప్పుడు కూడా వెనుక ఉండిపోయే వారితోనే కూర్చుండిపోండి. (84) ఇక ముందు వారిలో ఎవడు మరణించినా వాడి జనాజా నమాజును చేయకు. వారి సమాధి వద్ద నిలబడకు. ఎందుకంటే వారు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ తిరస్కరించారు. ఇంకా వారు అవిధేయులుగానే మరణించారు. (85) వారి ధనమూ, వారి సంతానమూ నిన్ను ప్రభావితం చెయ్యకూడదు. వీటిద్వారా వారిని ఈ ప్రపంచంలోనే శిక్షించాలనీ, వారి ప్రాణాలు అవిశ్వాస స్థితిలోనే పోవాలని అల్లాహ్ సంకల్పించాడు. (86) అల్లాహ్‌ను విశ్వసించండి, ఆయన ప్రవక్తతో కలసిపోరాడండి అనే ఆదేశం గల సూరా ఏదైనా అవతరించినప్పుడల్లా వారిలో సామర్థ్యం గలవారే తమను పోరాటం నుండి మన్నించాలని నీకు విజ్ఞప్తి చేసారు. మేము కూర్చుండి పోయేవారితో ఉండిపోతాము. మమ్మల్ని వదలిపెట్టండి అని వారన్నారు. (87) వారు కూర్చుండిపోయే వారిలో చేరిపోవటానికే ఇష్టపడ్డారు. వారి హృదయాలపై ముద్ర వేయడం జరిగింది. అందువల్ల వారు ఏమీ అర్థం చేసుకోలేరు. (88) కాని ప్రవక్త, అతనితో పాటు విశ్వాసులు తమ ధన ప్రాణాలకు తెగించి పోరాడారు. కనుక శుభాలన్నీ వీరికొరకే. ఇంకా సాఫల్యం పొందేవారు వీరే. (89) అల్లాహ్ వారి కొరకు క్రింద కాలువలు ప్రవహించే వనాలను సిద్ధం చేసి ఉంచాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం.

فَاِنۡ رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَآٮِٕفَةٍ مِّنۡهُمۡ
فَاسۡتَاۡذَنُوۡكَ لِلۡخُرُوۡجِ فَقُلْ لَّنۡ تَخۡرُجُوۡا مَعِىَ
اَبَدًا وَّلَنۡ تُقَاتِلُوۡا مَعِىَ عَدُوًّا ؕ اِنَّكُمۡ رَضِيۡتُمۡ
بِالۡقُعُوۡدِ اَوَّلَ مَرَّةٍ فَاقۡعُدُوۡا مَعَ الۡخٰلِفِيۡنَ ﴿83﴾
وَلَا تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنۡهُمۡ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمۡ
عَلٰى قَبۡرِهٖ ؕ اِنَّهُمۡ كَفَرُوۡا بِاللّٰهِ وَرَسُوۡلِهٖ وَمَاتُوۡا
وَهُمۡ فٰسِقُوۡنَ ﴿84﴾
وَلَا تُعۡجِبۡكَ اَمۡوَالُهُمۡ وَاَوۡلَادُهُمۡ ؕ اِنَّمَا يُرِيۡدُ
اللّٰهُ اَنۡ يُّعَذِّبَهُمۡ بِهَا فِى الدُّنۡيَا وَتَزۡهَقَ
اَنۡفُسُهُمۡ وَهُمۡ كٰفِرُوۡنَ ﴿85﴾
وَاِذَاۤ اُنۡزِلَتۡ سُوۡرَةٌ اَنۡ اٰمِنُوۡا بِاللّٰهِ وَجَاهِدُوۡا مَعَ
رَسُوۡلِهِ اسۡتَاۡذَنَكَ اُولُوا الطَّوۡلِ مِنۡهُمۡ وَقَالُوۡا
ذَرۡنَا نَكُنۡ مَّعَ الۡقٰعِدِيۡنَ ﴿86﴾
رَضُوۡا بِاَنۡ يَّكُوۡنُوۡا مَعَ الۡخَوَالِفِ وَطُبِعَ عَلٰى
قُلُوۡبِهِمۡ فَهُمۡ لَا يَفۡقَهُوۡنَ ﴿87﴾
لٰكِنِ الرَّسُوۡلُ وَالَّذِيۡنَ اٰمَنُوۡا مَعَهٗ جٰهَدُوۡا
بِاَمۡوَالِهِمۡ وَاَنۡفُسِهِمۡ ؕ وَاُولٰٓٮِٕكَ لَهُمُ
الۡخَيۡرٰتُ وَاُولٰٓٮِٕكَ هُمُ الۡمُفۡلِحُوۡنَ ﴿88﴾
اَعَدَّ اللّٰهُ لَهُمۡ جَنّٰتٍ تَجۡرِىۡ مِنۡ تَحۡتِهَا الۡاَنۡهٰرُ
خٰلِدِيۡنَ فِيۡهَا ؕ ذٰلِكَ الۡفَوۡزُ الۡعَظِيۡمُ ﴿89﴾ 11 ع 9 17

(90) ఎడారి అరబ్బులు కూడా వెనుక ఉండిపోవటానికి అనుమతి కోసం సాకులు వెదికారు. అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ అసత్యపు వాగ్దానం చేసినవారు వెనుకనే కూర్చుండిపోయారు. అవిశ్వాస వైఖరిని అవలంబించిన ఎడారి అరబ్బులు త్వరలోనే వ్యధాభరితమైన శిక్షకు గురవుతారు. (91) వృద్ధులూ, వ్యాధిగ్రస్తులూ, దారిభత్యాలు లేనివారు అయితే వారిపై ఏ దోషం లేదు. కాని వారు అల్లాహ్‌పట్ల, ఆయన ప్రవక్తపట్ల శ్రేయోభిలాషులుగా మెలిగితే, ఇటువంటి సజ్జనుల పట్ల ఆరోపణకు ఎలాంటి ఆస్కారం లేదు. అల్లాహ్ క్షమించేవాడూ, మన్నించేవాడూను. (92) స్వయంగా వచ్చి, "మా కొరకు వాహనాలు సమకూర్చండి" అని నీకు విజ్ఞప్తి చేసిన వారి పట్ల కూడా ఆరోపణకు ఎలాంటి అవకాశం లేదు. నీవు "నేను మీ కొరకు వాహనాలను ఏర్పాటు చేయలేను" అని అన్నప్పుడే గత్యంతరం లేక వారు మరలిపోయారు. వారి కళ్ళ నుండి అశ్రువులు ప్రవహించాయి. వారు తమ ధనంతో పోరాటంలో పాల్గొనే శక్తి తమకు లేనందుకు చాలా బాధపడ్డారు. (93) అయితే ధనవంతుల పట్ల ఆక్షేపణ ఉంది. ఎందుకంటే తమను పోరాటం విషయంలో మన్నించవలసిందిగా నీకు విజ్ఞప్తి చేసారు. వారు ఇంటి వద్ద కూర్చుండిపోయే వారిలో చేరిపోవటానికి ఇష్టపడ్డారు. అల్లాహ్ వారి హృదయాలపై ముద్రవేశాడు. అందువల్ల వారు ఏమీ తెలుసుకోలేరు.

وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ الْاَعْرَابِ لِيُؤْذَنَ لَهُمْ
وَقَعَدَ الَّذِيْنَ كَذَبُوا اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ سَيُصِيْبُ
الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿90﴾

لَيْسَ عَلَى الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى وَلَا عَلَى
الَّذِيْنَ لَا يَجِدُوْنَ مَا يُنْفِقُوْنَ حَرَجٌ اِذَا نَصَحُوْا
لِلّٰهِ وَرَسُوْلِهٖ ؕ مَا عَلَى الْمُحْسِنِيْنَ مِنْ سَبِيْلٍ ؕ
وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۙ﴿91﴾

وَّلَا عَلَى الَّذِيْنَ اِذَا مَآ اَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَاۤ
اَجِدُ مَاۤ اَحْمِلُكُمْ عَلَيْهِ ۪ تَوَلَّوْا وَّاَعْيُنُهُمْ
تَفِيْضُ مِنَ الدَّمْعِ حَزَنًا اَلَّا يَجِدُوْا
مَا يُنْفِقُوْنَ ؕ﴿92﴾

اِنَّمَا السَّبِيْلُ عَلَى الَّذِيْنَ يَسْتَاْذِنُوْنَكَ وَهُمْ
اَغْنِيَآءُ ۚ رَضُوْا بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ ۙ
وَطَبَعَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿93﴾

75 – 93 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : ఖుర్‌ఆన్ కపటుల అనేక కుట్రలను, పన్నాగాలను బట్టబయలు చేసింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో వారితో కఠినంగా ప్రవర్తించమని కూడా ఆదేశించింది. కపటులు లోపల అవిశ్వాసం ఉన్నా పైకి ముస్లిముల్లా వ్యవహరించేవారు. వీరు ప్రవక్త (స)ను, ముస్లిములను, ఇస్లామ్‌ను నష్టపరచడానికి తమ శాయశక్తులా ప్రయత్నించేవారు.

తమ సభలలో అవిశ్వాసపు వచనాలు పలికేవారు. అసత్యపు ప్రమాణాలతో ప్రవక్త (స)ని నమ్మించేవారు. అల్లాహ్ మాకు ధనం ప్రసాదిస్తే మేము కూడా సత్కార్యాల్లో ఆ ధనాన్ని ఖర్చుపెడతామని అనేవారు. కాని అల్లాహ్ వారికి ధనం ప్రసాదించగానే పిసినారులుగా మారిపోయారు. ఇతరుల్ని కూడా ఖర్చుపెట్టకుండా ఆపేవారు. కపటులు ఒకవేళ యుద్ధమే వస్తే ప్రాణాలకు తెగించి పోరాడుతామని అనేవారు. కాని యుద్ధం సంభవిస్తే ఏవో సాకులు చెప్పి యుద్ధంలో పాల్గొనేవారు కాదు. ఇంకా ఇతరుల్ని కూడా పాల్గొనకుండా వారించేవారు.

75 – 93 వాక్యాల వ్యాఖ్యానం : కొందరు కపటులు, "ఒకవేళ అల్లాహ్ వారికి ధనం ప్రసాదిస్తే, దైవమార్గంలో ఖర్చుపెట్టి పుణ్యాత్ములలో చేరిపోతామని" అల్లాహ్‌పై ప్రమాణం చేసారని ఈ వాక్యంలో పేర్కొనబడింది. ఆ తరువాత వారు ఆ వాగ్దానాన్ని భంగపరిచారు. తమ నోటి మాటకు కూడా విలువ ఇవ్వలేదు. ఇంకా పిసినారులుగా ప్రవర్తించారు. దీని ఫలితంగా అల్లాహ్ వారి మనసులను కపటత్వానికి నిలయాలుగా మార్చాడు. అల్లాహ్ వారి సంకల్పాలను, నిర్ణయాలను, కుట్రలను తెలుసుకునేవాడని, ఇంకా అగోచర జ్ఞానం గలవాడని వారికి తెలియదా? వీరు అసత్యపు ప్రమాణాలు చేస్తున్నారని, ధనం రాగానే ధన వ్యామోహంలో అంతా మరిచిపోతారని పిసినారిగా వ్యవహరిస్తారని అల్లాహ్‌కు ముందే తెలుసు. ఎందుకంటే అల్లాహ్ సమస్త విషయాలు క్షుణ్ణంగా తెలిసినవాడు.

79వ వాక్యంలో కపటులు నిరంతరం ముస్లిములపై ఆరోపణాస్త్రాలు సంధించేవారు. అల్లాహ్ మార్గంలో ధ్యానం చేసేవారిని ప్రదర్శనాబుద్ధి గలవారుగా ఎద్దేవా చేసేవారు. ఎవరైనా కాయకష్టం చేసి సంపాదించిన దాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చుపెడితే అల్లాహ్‌కు ఇంత చిన్న మొత్తం ఎంతమాత్రం అవసరం లేదు అని అనేవారు. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ ఇలా అంటున్నారు : "ప్రవక్త (స) అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయమని ప్రోత్సహిస్తే, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ నాలుగువేలు అల్లాహ్ మార్గంలో దానం చేసారు. ఇంకా ఆసిమ్ బిన్ అదీ వంద వసఖ్‌ల ఖర్జూరం దానం చేసారు. అది చూసి కపటులు ఇది కేవలం ప్రదర్శనాబుద్ధి అని అన్నారు. అబూ అఖీల్ తన కూలి డబ్బుతో ఒక 'సా' ఖర్జూరం తెచ్చి ఉన్న ఖర్జూరాలపై వేసారు. అది చూసి కపటులు ఎగతాళి చేసారు. ఇంకా అల్లాహ్‌కు ఈ ఒక 'సా' ఖర్జూరం అవసరం లేదు అని హాస్యంగా మాట్లాడారు. అల్లాహ్ విశ్వాసులను అపహాస్యం చేసినందుకు తగిన ప్రతీకారం తీర్చుకుంటానని, ఇంకా వారిని అవమానానికి గురిచేస్తానని, విశ్వాసులకు ఉన్నత స్థానాలు ప్రసాదిస్తానని వాగ్దానం చేసాడు.

80వ వాక్యంలో కపటులు క్షమాపణకు అర్హులు కారని, మీరు వారి క్షమాపణ కోసం కోరినా, కోరకపోయినా ఒకటేనని తన ప్రవక్తకు అల్లాహ్ తెలియపర్చటం జరిగింది.

(94) మీరు వారి వద్దకు తిరిగి వెళ్ళినప్పుడు, వారు
అనేక రకాల సాకులు చెబుతారు. మీరు ఇలా
చెప్పండి : సాకులు వెదక్కండి. మేము మిమ్మల్ని
ఎన్నటికీ నమ్మము. అల్లాహ్ మీ పరిస్థితులన్నీ మాకు
తెలిపాడు. ఇక అల్లాహ్, ఆయన ప్రవక్తా మీ
ప్రవర్తనను చూస్తారు. తరువాత ఆయన వైపునకు
మీరు మరలింపబడతారు. ఆయన బహిరంగంగా
ఉన్నవీ గుప్తంగా ఉన్నవీ అన్నీ ఎరిగినవాడు. మీరు
ఏం చేస్తూ ఉండేవారో ఆయన మీకు తెలుపుతాడు.
(95) నీవు తిరిగివచ్చిన తరువాత నీ ముందు వారు
ప్రమాణాలు చేస్తారు, వారిని నీవు ఉపేక్షించాలని.
కనుక నీవు వారిని తప్పకుండా ఉపేక్షించు.
ఎందుకంటే వారు మాలిన్యం వంటివారు. వారి
స్థానం నరకం. ఇదే వారి సంపాదనకు ప్రతిఫలం.
(96) వారు నీ ప్రసన్నత కోసం నీ సమక్షంలో
ప్రమాణాలు చేస్తారు. వాస్తవంగా ఒకవేళ నీవు వారి
పట్ల ప్రసన్నత చూపినా అల్లాహ్ ఇటువంటి
విద్రోహుల పట్ల ఎన్నటికీ ప్రసన్నుడు కాడు. (97)
ఈ ఎడారి అరబ్బులు అవిశ్వాసం విషయంలో,
కాపట్యం విషయంలో కరడుగట్టినవారు. కనుక
అల్లాహ్ తన ప్రవక్తపై అవతరింపజేసిన ధార్మిక
హద్దులు వారికి తెలియకుండా ఉండే అవకాశాలే
అధికంగా ఉన్నాయి. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు,
వివేకవంతుడూను. (98) అల్లాహ్ మార్గంలో ఖర్చు
పెడుతున్నప్పుడు అది బలవంతంగా తమపై
రుద్దబడిందని భావించేవారు కూడా ఈ ఎడారి
అరబ్బులలో కొందరు ఉన్నారు. మీ గురించి వారు
కాలం మార్పుల కోసం నిరీక్షిస్తున్నారు. వాస్తవంగా
సంకట వలయం వారినే చుట్టుముట్టి ఉంది. అల్లాహ్
అన్నీ వినేవాడూ, అన్నీ తెలిసినవాడూను.

يَعْتَذِرُوْنَ اِلَيْكُمْ اِذَا رَجَعْتُمْ اِلَيْهِمْ ؕ قُلْ لَّا
تَعْتَذِرُوْا لَنْ نُّؤْمِنَ لَكُمْ قَدْ نَبَّاَنَا اللّٰهُ مِنْ
اَخْبَارِكُمْ ؕ وَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ ثُمَّ
تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ
بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿94﴾
سَيَحْلِفُوْنَ بِاللّٰهِ لَكُمْ اِذَا انْقَلَبْتُمْ اِلَيْهِمْ
لِتُعْرِضُوْا عَنْهُمْ ؕ فَاَعْرِضُوْا عَنْهُمْ ؕ اِنَّهُمْ
رِجْسٌ ٝ وَّمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ جَزَآءًۢ بِمَا كَانُوْا
يَكْسِبُوْنَ ﴿95﴾
يَحْلِفُوْنَ لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۚ فَاِنْ تَرْضَوْا
عَنْهُمْ فَاِنَّ اللّٰهَ لَا يَرْضٰى عَنِ الْقَوْمِ
الْفٰسِقِيْنَ ﴿96﴾
اَلْاَعْرَابُ اَشَدُّ كُفْرًا وَّنِفَاقًا وَّاَجْدَرُ اَلَّا
يَعْلَمُوْا حُدُوْدَ مَآ اَنْزَلَ اللّٰهُ عَلٰى رَسُوْلِهٖ ؕ وَاللّٰهُ
عَلِيْمٌ حَكِيْمٌ ﴿97﴾

وَمِنَ الْاَعْرَابِ مَنْ يَّتَّخِذُ مَا يُنْفِقُ مَغْرَمًا
وَّيَتَرَبَّصُ بِكُمُ الدَّوَآئِرَ ؕ عَلَيْهِمْ دَآئِرَةُ
السَّوْءِ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿98﴾

(99) ఎడారి అరబ్బులలోనే కొంతమంది అల్లాహ్‌నూ, అంతిమదినాన్నీ విశ్వసిస్తారు. తాము ఖర్చుచేసే దాన్ని అల్లాహ్ సాన్నిహిత్యం పొందటానికి ప్రవక్త నుండి అల్లాహ్ కారుణ్యానికై ప్రార్థనలు పొందటానికి సాధనంగా చేసుకుంటారు. అవును, నిస్సందేహంగా అది అల్లాహ్ సాన్నిహిత్యం పొందటానికి సాధనమే. అల్లాహ్ వారిని తప్పకుండా తన కారుణ్యంలోనికి ప్రవేశింపజేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను. (100) అందరికంటే ముందు విశ్వాస సందేశాన్ని స్వీకరించిన ముహాజిరీన్ల పట్ల, అన్సారుల పట్ల నిజాయితీతో వారిని అనుసరించిన వారి పట్ల అల్లాహ్ తృప్తి చెందాడు. వారు కూడా అల్లాహ్ పట్ల తృప్తి చెందారు. అల్లాహ్ వారి కొరకు క్రింద సెలయేళ్లు ప్రవహించే వనాలను సిద్ధంచేసి ఉంచాడు. వారు వాటిలో ఎల్లప్పుడూ ఉంటారు. ఇదే మహాద్భుతమైన సాఫల్యం. (101) మీ చుట్టుప్రక్కల ఉండే ఎడారి అరబ్బులలో కపటులు చాలామంది ఉన్నారు. అదేవిధంగా మదీనావాసుల్లో కూడా కపటులు ఉన్నారు. వారు కాపట్యంలో ఆరితేరినవారు. మీరు వారిని ఎరుగరు. మేము వారిని ఎరుగుదుము. త్వరలో మేము వారికి రెట్టింపు శిక్షను విధిస్తాము. తరువాత వారు కఠిన శిక్ష వైపునకు తరలింపబడతారు.

وَمِنَ الْاَعْرَابِ مَنْ يُّؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ
وَيَتَّخِذُ مَا يُنْفِقُ قُرُبٰتٍ عِنْدَ اللّٰهِ وَصَلَوٰتِ
الرَّسُوْلِ ؕ اَلَاۤ اِنَّهَا قُرْبَةٌ لَّهُمْ ؕ سَيُدْخِلُهُمُ
اللّٰهُ فِيْ رَحْمَتِهٖ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۧ﴿99﴾ ع 12 10 1

وَالسّٰبِقُوْنَ الْاَوَّلُوْنَ مِنَ الْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ
وَالَّذِيْنَ اتَّبَعُوْهُمْ بِاِحْسَانٍ ۙ رَّضِيَ اللّٰهُ عَنْهُمْ
وَرَضُوْا عَنْهُ وَاَعَدَّ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ تَحْتَهَا
الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَاۤ اَبَدًا ؕ ذٰلِكَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿100﴾

وَمِمَّنْ حَوْلَكُمْ مِّنَ الْاَعْرَابِ مُنٰفِقُوْنَ ۛؕ وَمِنْ
اَهْلِ الْمَدِيْنَةِ ۛؔ مَرَدُوْا عَلَى النِّفَاقِ ۫
لَا تَعْلَمُهُمْ ؕ نَحْنُ نَعْلَمُهُمْ ؕ سَنُعَذِّبُهُمْ
مَّرَّتَيْنِ ثُمَّ يُرَدُّوْنَ اِلٰى عَذَابٍ عَظِيْمٍ ۚ﴿101﴾

(102) తమ తప్పులను ఒప్పుకున్నవారూ కొందరు ఉన్నారు. వారి ఆచరణలో కొంత మంచీ, కొంత చెడూ ఉన్నాయి. అల్లాహ్ వారిని మళ్ళీ కరుణించడం అనేది అసంభవమేమీ కాదు. నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ కరుణించేవాడూను.

وَاٰخَرُوْنَ اعْتَرَفُوْا بِذُنُوْبِهِمْ خَلَطُوْا عَمَلًا
صَالِحًا وَّاٰخَرَ سَيِّئًا ؕ عَسَى اللّٰهُ اَنْ يَّتُوْبَ
عَلَيْهِمْ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿102﴾

(103) ఓ ప్రవక్తా! నీవు వారి సంపదల నుండి దానధర్మాలు తీసుకొని వారిని పరిశుద్ధపరచు. ఇంకా వారిని వాటి ద్వారా ముందుకు నడుపు. వారికొరకు ప్రార్థించు, ఎందుకంటే నీ ప్రార్థన వల్ల వారికి శాంతి లభిస్తుంది. అల్లాహ్ అన్నీ వినేవాడూ అన్నీ తెలిసినవాడూను. (104) అల్లాహ్ తన దాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడని, వారి దాన ధర్మాలను స్వీకరిస్తాడని, ఇంకా నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూ అని వారికి తెలియదా?

(105) ప్రవక్తా! వారితో ఇలా అను : “మీరు ఆచరించండి. అల్లాహ్, ఆయన ప్రవక్తా, విశ్వాసులూ మీ ఆచరణ వైఖరి ఎలా ఉంటుందో గమనిస్తారు. ఆ తరువాత మీకు బహిరంగంగా ఉన్నవీ, గుప్తంగా ఉన్నవీ తెలిసిన ఆయన వైపునకు మీరు మరలింపబడతారు. మీరు ఏం చేస్తూ ఉండేవారో అన్నీ ఆయన మీకు తెలుపుతాడు. (106) మరికొందరి వ్యవహారం అల్లాహ్ ఆజ్ఞ కోసం వేచి ఉన్నది. ఆయన వారిని శిక్షించనూవచ్చు, వారిని కనికరించనూవచ్చు. అయితే అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూను.

(107) మరికొందరున్నారు, వారు ఒక మసీదును నిర్మించారు. దాని ఉద్దేశ్యం నష్టం కలిగించాలనీ, ఇంకా అవిశ్వాసాన్ని అనుసరించాలనీ, విశ్వాసులలో చీలికలు తీసుకురావాలని, ఇదివరకు అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ, వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తికి మాటుగా చెయ్యాలని, మాది సదుద్దేశమే అని (పదే పదే) ప్రమాణాలు చేస్తూ ఉంటారు. కానీ వారు అసత్యవాదులన్న విషయానికి అల్లాహ్‌యే సాక్షి.

خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ وَتُزَكِّيْهِمْ
بِهَا وَصَلِّ عَلَيْهِمْ ط اِنَّ صَلٰوتَكَ سَكَنٌ لَّهُمْ ط
وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿103﴾

اَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ هُوَ يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهٖ
وَيَاْخُذُ الصَّدَقٰتِ وَاَنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ
الرَّحِيْمُ ﴿104﴾

وَقُلِ اعْمَلُوْا فَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ
وَالْمُؤْمِنُوْنَ ط وَسَتُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ
وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ج ﴿105﴾

وَاٰخَرُوْنَ مُرْجَوْنَ لِاَمْرِ اللّٰهِ اِمَّا يُعَذِّبُهُمْ وَاِمَّا
يَتُوْبُ عَلَيْهِمْ ط وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿106﴾

وَالَّذِيْنَ اتَّخَذُوْا مَسْجِدًا ضِرَارًا وَّكُفْرًا
وَّتَفْرِيْقًا بَيْنَ الْمُؤْمِنِيْنَ وَاِرْصَادًا لِّمَنْ حَارَبَ
اللّٰهَ وَرَسُوْلَهٗ مِنْ قَبْلُ ط وَلَيَحْلِفُنَّ اِنْ اَرَدْنَآ اِلَّا
الْحُسْنٰى ط وَاللّٰهُ يَشْهَدُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿107﴾

لَا تَقُمْ فِيهِ أَبَدًا ۚ لَمَسْجِدٌ أُسِّسَ عَلَى التَّقْوَىٰ
مِنْ أَوَّلِ يَوْمٍ أَحَقُّ أَنْ تَقُومَ فِيهِ ۚ فِيهِ رِجَالٌ
يُحِبُّونَ أَنْ يَتَطَهَّرُوا ۚ وَاللَّهُ يُحِبُّ الْمُطَّهِّرِينَ ﴿108﴾

(108) నీవు ఆ కట్టడంలో ఎన్నడూ నిలబడకు. మొట్టమొదటి రోజు నుండే దైవభీతి ఆధారంగా నిర్మించబడిన మసీదే నీవు నిలబడటానికి తగినది. అందులో పరిశుద్ధతను ప్రేమించే ప్రజలున్నారు. అల్లాహ్‌కు పరిశుద్ధతను పాటించేవారంటేనే ఇష్టం.

أَفَمَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ تَقْوَىٰ مِنَ اللَّهِ
وَرِضْوَانٍ خَيْرٌ أَمْ مَنْ أَسَّسَ بُنْيَانَهُ عَلَىٰ شَفَا
جُرُفٍ هَارٍ فَانْهَارَ بِهِ فِي نَارِ جَهَنَّمَ ۗ وَاللَّهُ لَا
يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ﴿109﴾

(109) తన కట్టడపు పునాదులను దైవభీతితో, దైవప్రీతి పొందాలనే కాంక్షతో లేపినవాడు ఉత్తముడా? లేదా తన కట్టడాన్ని లోయ యొక్క డొల్ల అంచుపై లేపిన వాడు ఉత్తముడా? అది అతన్ని తీసుకొని నేరుగా నరకాగ్నిలో పడిపోయింది. అల్లాహ్ ఇటువంటి దుర్మార్గులకు ఎన్నటికీ సన్మార్గం చూపడు.

لَا يَزَالُ بُنْيَانُهُمُ الَّذِي بَنَوْا رِيبَةً فِي قُلُوبِهِمْ
إِلَّا أَنْ تَقَطَّعَ قُلُوبُهُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿110﴾ 13 ع 11 2

(110) వారు నిర్మించిన ఈ కట్టడం ఎల్లప్పుడూ వారి హృదయాలలో అపనమ్మకానికి మూలంగా ఉంటుంది - వారి హృదయాలు ముక్కలు ముక్కలుగా అయితేనే తప్ప. అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూను.

అత్తౌబ 94 - 110 ఆయత్‌ల వివరణ:

వాక్యాల సంబంధం : కపటులు, సాకులు, వంకలు పెట్టి యుద్ధాల్లో పాల్గొనేవారు కారని, తబూక్ యుద్ధ సమయంలో కూడా కపటులు యుద్ధంలో పాల్గొనకుండా ఉండిపోయారని తెలియజేయబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఇస్లామ్‌ని, ముస్లిములను నష్టపరచడానికి కపటులు ఒక మస్జిద్‌ని నిర్మించారు. దీన్ని "మస్జిదె జిరార్" అనేవారు. ప్రవక్త (స)ని ఒకసారి ఆ మసీదులోకి రమ్మని నమాజ్ చేయించమని కపటులు కోరారు. కాని అల్లాహ్‌తఆలా ప్రవక్త (స)ను నివారించి ఆ మసీదు దైవప్రార్థన నిమిత్తం నిర్మించబడలేదని, భూమిపై అల్లకల్లోలం, ఉపద్రవం సృష్టించటానికి నిర్మించబడిందని ముస్లిముల్లో విభేదాలు సృష్టించడానికి నిర్మించబడిందని తెలియజేసాడు. ప్రవక్త (స) దాన్ని కూల్చివేయమని ఆదేశించారు. సహాబాలు కూల్చివేసారు.

94-110 వాక్యాల వ్యాఖ్యానం :

ధనం ఉండి ఎలాంటి ఆటంకమూ లేని తబూక్ యుద్ధంలో పాల్గొనని కపటుల గురించి ప్రస్తావిస్తూ యుద్ధం నుండి తిరిగి వచ్చిన తరువాత మీ వద్దకు వచ్చి సాకులు వెదుకుతారని తెలియజేయబడింది. మీరు సాకులు వెదకకండనీ, మీ ఏ మాటా మేము వినమని, ఎందుకంటే మీ గురించి అంతా అల్లాహ్ తెలియజేసాడని, ఇక ముందు అల్లాహ్, ఆయన ప్రవక్త మీ ఆచరణను చూస్తారని, ఎందుకంటే ఆచరణే ముఖ్యమని, ఆ తరువాత మరణానంతరం అల్లాహ్ ముందు మీరు హాజరౌతారని అప్పుడు అల్లాహ్ మీరు చేసిన కార్యాల గురించి మీకు తెలియజేస్తాడని, వాటి ప్రతిఫలం ఇస్తాడని వారికి తెలియజేయవలసిందిగా ప్రవక్తను ఆజ్ఞాపించడం జరిగింది.

95వ వాక్యం : ఈ కపటులు మీ ముందు ప్రమాణాలు చేస్తారని, వారికి ఎలాంటి శిక్ష విధించకండని వీరు మాలిన్యం వంటివారని, వారి గురించి పట్టించుకోవటానికి కూడా వారు యోగ్యులు కారని, వారి నివాసం నరకం అని తెలియజేయబడింది.

96వ వాక్యం : మీరు వారికి ఏమీ అనకూడదని, వారి పట్ల సంతోషం వ్యక్తం చేయాలని, వారు మీ ముందు ప్రమాణాలు చేస్తున్నారు. కాని అల్లాహ్ ఇష్టపడని వారితో మీరు ఇష్టపడటం ముస్లిములకు తగని పని. ఎందుకంటే అల్లాహ్ ఇష్టపడిన, ప్రేమించిన వారినే మీరూ ఇష్టపడాలి, ప్రేమించాలి.

97వ వాక్యం : ఎడారి అరబ్బులు అవిశ్వాసంలో, కాపట్యంలో ఇతరులకన్నా కఠినులని తెలియజేయబడింది. ఎందుకంటే వీరిలో కఠినత్వం, దృఢత్వం ఉంటుంది. పండితులకు, సభలకు వీరు దూరంగా ఉంటారు. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు, "పల్లెవాసుల్లో కఠినత్వం ఉంటుందని" ప్రవక్త (స) చెప్పారు. (సహీహ్ అబూదావూద్ – హ.నెం. 2859)

98వ వాక్యం : 'గరామహ్' అంటే జరిమానా అని అర్థం. వారు కేవలం పరిస్థితుల వల్ల ఇస్లాం స్వీకరించారు. ఈ కారణంగా వారికి కాపట్య రోగం పట్టుకుంది. వారు జకాత్ని, జిహాద్ని జరిమానాగా, పరిహారంగా భావించేవారు. పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని ఎదురు చూస్తుండేవారు. ఆ తరువాత ప్రవక్త (స) మరణానంతరం మంచి అవకాశంగా భావించి కొందరు ఇస్లాంకు దూరమయ్యారు. మరికొందరు జకాత్ చెల్లించడానికి నిరాకరించారు. ఇలాంటి వారితో అబూబకర్ (ర) పోరాడారు. (తైసీరుల్ ఖుర్ఆన్)

99వ వాక్యం – వీరు ఇంకో కోవకు చెందినవారు. వీరు పట్టణాలకు దూరంగా ఉన్నప్పటికీ వీరికి అల్లాహ్ని తీర్పుదినాన్ని విశ్వసించే భాగ్యం కలిగింది. విశ్వాసం ఫలితంగా వీరి అజ్ఞానం దూరం అయింది. వీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయబడిన దాన్ని అల్లాహ్ ప్రీతి, ప్రవక్త ప్రార్థన పొందటానికి తగిన సాధనంగా భావించేవారు. ప్రవక్త (స) అల్లాహ్ మార్గంలో ఖర్చుచేసేవారి కోసం ప్రార్థించేవారు. ఒకసారి ఒక వ్యక్తి గురించి ఇలా ప్రార్థించారు : "ఓ అల్లాహ్! అబీ అవ్ఫా కుటుంబీకులపై కారుణ్యం అవతరింపజేయి." (సహీహ్ బుఖారీ – హ.నెం. 4166) (అహ్సనుల్ బయాన్)

102వ వాక్యం : సోమరితనం, అలసత్వం, సుఖలాలస వల్ల యుద్ధంలో పాల్గొనని వారి గురించి ప్రస్తావించబడింది. వీరు విశ్వాసులే. తమ తప్పులను ఒప్పుకునేవారు. సత్కార్యాలు కూడా చేసేవారు. అల్లాహ్ వారిని క్షమించగలడని ఆశించబడుతుంది. ఈ వాక్యం ఒక ప్రత్యేక వర్గం కొరకు అవతరించింది. కాని ఇది అందరికీ వర్తిస్తుంది. పాపపుణ్యాలు చేసే ప్రతి వారికి ఇది వర్తిస్తుంది. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు – "రాత్రి నా వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. నన్ను లేపి తీసుకొని వెండి బంగారు ఇటుకలతో చేసిన నగరం వైపు తీసుకొని పోయారు. అక్కడ మేము ఒక వ్యక్తిని చూసాము. అతని సగం శరీరం అందంగా ఉంది, సగం శరీరం అందవికారంగా ఉంది. నా ఇద్దరు మిత్రులు అతనితో "ముందు ఉన్న కోనేరులో వెళ్ళి స్నానం చేయండి" అని అన్నారు. అతను వెళ్ళి స్నానం చేసి వెంటనే అందంగా సుందరంగా మారిపోయాడు. అప్పుడు వాళ్ళిద్దరూ నాతో ఇది 'జన్నతె అద్న్' అని, ఇది మీ నివాస స్థలం అని, వీళ్ళు పుణ్యాలు పాపాలు చేసేవారని అల్లాహ్ వారిని క్షమించాడని అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 4306) (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఈ వాక్యం అబూ లుబాబహ్, అతని స్నేహితుల నుద్దేశించి అవతరించిందని, వీరు నిజ ముస్లిములని ఇబ్నె అబ్బాస్ (ర) అభిప్రాయపడ్డారు.

అందువల్లే ప్రవక్త (స) యుద్ధానంతరం తిరిగి వచ్చినప్పుడు వీరు తమ తప్పును ఒప్పుకుంటూ మస్జిదె

నబవీలోని స్థంభాలకు తమను తాము బంధించుకొని ప్రవక్త (స) వచ్చి తమ స్వహస్తాలతో విడిపించనంత వరకు ఈ స్థితిలోనే నిరాహారదీక్ష చేపడతామని ప్రమాణం చేసారు. చివరికి వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ప్రవక్త (స) వచ్చి తన స్వహస్తాలతో కట్టు విప్పారు. (ఇబ్నె జరీర్)

ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు, వారి పశ్చాత్తాపం స్వీకరించబడిన తరువాత తమ ధన సంపదలను ప్రవక్త (స) సమక్షంలో హాజరుపరచి "మా దానధర్మాలను స్వీకరించండి, ఇంకా మా క్షమాపణ కొరకు ప్రార్థించండి" అని కోరారు. కాని ప్రవక్త (స) ఆ మేరకు అల్లాహ్ నాకు అనుమతి ఇవ్వలేదు అని స్వీకరించలేదు. (వహీదీ)

104వ వాక్యం : అందుచేత ఎవరైనా దానధర్మాలను తీసుకొని వస్తే ప్రవక్త (స) అతని గురించి "ఓ అల్లాహ్! ఫలానా వ్యక్తి కుటుంబంపై నీ కరుణాకటాక్షాలు ప్రసాదించు" అని దుఆ చేసేవారు. (సహీహ్ బుఖారీ – హ.నెం.1402)

దానధర్మాలు స్వీకరించటం అంటే వాటిలో వృద్ధి ప్రసాదించటం అని అర్థం. (అయితే అది హలాల్ సంపాదన అయి ఉండాలి) ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "మీరు గుర్రం సంతానాన్ని సంరక్షించినట్లు అల్లాహ్ మీ దానధర్మాలను సంరక్షిస్తారు. చివరికి ఒక ఖర్జూరం అంత దానం కూడా వృద్ధి చెంది ఉహద్ కొండంత అవుతుంది." (సహీహ్ బుఖారీ – హ.నెం.1321) (అష్రఫుల్ హవాషీ)

105వ వాక్యం : ఇది అల్లాహ్ తరఫు నుండి ఒక విధమైన హెచ్చరిక. "ఓ ప్రజలారా! మీరు చేస్తున్న ఏ పని కూడా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు, మరియు విశ్వాసులకు తెలియకుండా లేదు" అని అనబడింది. అందువల్ల సత్కార్యాలు చేయండి, కేవలం అల్లాహ్ ప్రీతికోసం చేయండి. ఎందుకంటే ప్రతికార్యం అల్లాహ్ వద్ద లిఖించటం జరుగుతుంది. పాపకార్యాలకు దూరంగా ఉండి సత్కార్యాలు చేయండి. ఆ తరువాత మీరందరూ అల్లాహ్ ముందు నిలబడతారని, అపుడు సత్కార్యాలకు మంచి ప్రతిఫలం, దుష్కార్యాలకు చెడు ప్రతిఫలం ఇవ్వడం జరుగుతుందని చెప్పబడింది.

106వ వాక్యం : అంటే మూడు రకాలకు చెందిన ముస్లిములు – వీరు సోమరితనం వల్ల యుద్ధంలో పాల్గొనలేదు. ఇంకా ప్రవక్త (స) ముందు కపటుల్లా అసత్యమైన సాకులు చెప్పి క్షమాపణ కోరనూ లేదు. వీరి వ్యవహారం గంభీరంగా తీసుకోబడింది. ప్రవక్త (స) వీరిని సామాజిక బహిష్కరణ చేయమని ముస్లిములను ఆదేశించారు. వీరి గురించే అల్లాహ్ వీరిని కఠిన శిక్షకు గురిచేయగలం లేదా వారిని క్షమించగలం అని పేర్కొన్నాడు. అయితే అల్లాహ్ కారుణ్యం వల్ల వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ఇది ఈ సూరాలోని 118వ వాక్యంలో ప్రస్తావించబడింది.

107 : ఈ మసీదును కపటులు తమ కార్యకలాపాలకు, కుట్రలకు, కుతంత్రాలకు స్థావరంగా నిర్మించారు. ఇందులో అబూ ఆమిర్ రాహిబ్ ప్రధాన పాత్రను పోషించాడు. అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్, ప్రవక్త (స) ను రాజకీయ ప్రత్యర్థిగా భావించినట్లే, అబూ ఆమిర్ రాహిబ్ ప్రవక్త (స)ను ధార్మిక ప్రత్యర్థిగా భావించేవాడు. అవిశ్వాసులు, విగ్రహారాధకులు, యూదులు, ఇస్లామీయ శక్తిని ఎదుర్కోవటంలో విఫలురైన తరువాత ముస్లిములకు వ్యతిరేకంగా రోము చక్రవర్తిని పురికొలపడానికి ప్రయత్నించారు.

కపటులు రోము వెళ్ళకముందే మసీదును నిర్మించే నిర్ణయం తీసుకున్నారు. అక్కడి ప్రతినిధి ఎవరైనా వస్తే అతడితో కుట్రలు, పన్నాగాలు పన్నటానికి. కపటులు ప్రవక్త (స)తో, మస్జిదె ఖుబా దూరంగా ఉందని, వర్షంలో అక్కడికి వెళ్ళడం కష్టంగా ఉందని, అందువల్లే దీన్ని నిర్మించామని, తమరు వచ్చి శుభసూచకంగా రెండు రకాత్‌లు నమాజ్ చేయమని కోరారు. ఆ సమయంలో ప్రవక్త (స) తబూక్ యుద్ధం కొరకు బయలుదేరుతున్నారు. అయితే తిరుగు ప్రయాణంలో చేస్తానని వాగ్దానం చేసారు. కాని ప్రవక్త (స) అక్కడ నమాజు చేయలేదు. పైగా కొంతమంది అనుచరులను పంపి దాన్ని కూల్చివేసారు.

اِنَّ اللّٰهَ اشْتَرٰى مِنَ الْمُؤْمِنِيْنَ اَنْفُسَهُمْ
وَاَمْوَالَهُمْ بِاَنَّ لَهُمُ الْجَنَّةَ ؕ يُقَاتِلُوْنَ فِيْ
سَبِيْلِ اللّٰهِ فَيَقْتُلُوْنَ وَيُقْتَلُوْنَ ۫ وَعْدًا عَلَيْهِ
حَقًّا فِي التَّوْرٰىةِ وَالْاِنْجِيْلِ وَالْقُرْاٰنِ ؕ وَمَنْ
اَوْفٰى بِعَهْدِهٖ مِنَ اللّٰهِ فَاسْتَبْشِرُوْا بِبَيْعِكُمُ
الَّذِيْ بَايَعْتُمْ بِهٖ ؕ وَذٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيْمُ ﴿111﴾

اَلتَّآئِبُوْنَ الْعٰبِدُوْنَ الْحٰمِدُوْنَ السَّآئِحُوْنَ
الرّٰكِعُوْنَ السّٰجِدُوْنَ الْاٰمِرُوْنَ بِالْمَعْرُوْفِ
وَالنَّاهُوْنَ عَنِ الْمُنْكَرِ وَالْحٰفِظُوْنَ لِحُدُوْدِ اللّٰهِ ؕ
وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ﴿112﴾

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِيْنَ اٰمَنُوْۤا اَنْ يَّسْتَغْفِرُوْا
لِلْمُشْرِكِيْنَ وَلَوْ كَانُوْۤا اُولِيْ قُرْبٰى مِنْۢ بَعْدِ مَا
تَبَيَّنَ لَهُمْ اَنَّهُمْ اَصْحٰبُ الْجَحِيْمِ ﴿113﴾

(111) నిశ్చయంగా విశ్వాసుల నుండి అల్లాహ్ వారి ప్రాణాలనూ, వారి సంపదలనూ స్వర్గానికి బదులుగా కొనుక్కున్నాడు. వారు అల్లాహ్ మార్గంలో పోరాడుతారు. చంపుతారు, చంపబడతారు. తౌరాతులో, ఇంజీలులో, ఖుర్ఆన్‌లో వారికి అల్లాహ్ చేసిన వాగ్దానం సత్యమైనది. తన వాగ్దానాన్ని నెరవేర్చటంలో అల్లాహ్‌ను మించినవాడెవడు? మీరు అల్లాహ్‌తో చేసిన ఈ వ్యాపారానికి సంతోషించండి. ఇదే అన్నిటికంటే మహత్తరమైన సాఫల్యం.

(112) పశ్చాత్తాపం చెందేవారూ, ఆయన్ని ఆరాధించేవారూ, ఆయన్ని స్తుతించేవారూ, సంచరించేవారూ, రుకూలు చేసేవారూ, సజ్దా చేసేవారూ, మంచిని చేయండి అని ఆజ్ఞాపించే వారూ, చెడునుండి నిరోధించేవారూ, అల్లాహ్ విధించిన హద్దులను కాపాడేవారూ. ఓ ప్రవక్తా! ఇటువంటి విశ్వాసులకు శుభవార్త ఇవ్వు.
(113) అల్లాహ్‌కు సాటి కల్పించేవారిని క్షమించవలసిందిగా ప్రార్థించటం ప్రవక్తకూ, విశ్వాసులకూ తగనిపని. వారు వారికి బంధువులైనప్పటికీ, ఇంకా వారు నరకానికి అర్హులని స్పష్టమైనప్పటికీ,

108 : అబూ సయీద్ ఖుద్రీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – “దైవభీతి ఆధారంగా నిర్మించబడిన మసీదు ఏది” అని ప్రశ్నించబడింది. ‘మస్జిదె ఖుబా’ అని ఒకరన్నారు. మస్జిదె నబవీ అని ఇంకొకరన్నారు. అప్పుడు ప్రవక్త (స) ‘ఇదే ఈ నా మస్జిద్ (మస్జిదె నబవి)’ అని అన్నారు. (తిర్మిజి – హ.నెం.323) (తైసీరుర్రహ్మాన్)

హదీసులో ఖుబా వారు అని వచ్చింది. ప్రవక్త (స) వీరితో మీ పరిశుద్ధత గురించి అల్లాహ్ గొప్పగా ప్రశంసించాడు. అసలు మీరేం చేస్తారు? అని ప్రశ్నించారు. అప్పుడు వారు మేము (తహారత్ నిమిత్తం) మట్టిగడ్డలతో పాటు నీళ్లను కూడా ఉపయోగిస్తాము అని అన్నారు (సహీహ్ ఇబ్నె ఖుజైమ – హ.నెం.83) (ఇబ్నె కసీర్). ఇబ్నె కసీర్ (ర) ప్రాచీన మసీదులలో నమాజు చదవడం అభిలషణీయం అనడానికి ఈ వాక్యం సాక్ష్యం అని అంటున్నారు. ఇంకా సంపూర్ణంగా పరిశుద్ధత పాటించేవారితో ప్రార్థన చేయటం కూడా అభిలషణీయమే అని అభిప్రాయపడుతున్నారు.

109 : ఈ వాక్యంలో విశ్వాసి మరియు కపటి కార్యాల ఉదాహరణలు ప్రస్తావించబడ్డాయి. విశ్వాసి దైవభీతి, దైవప్రీతి కోసం సత్కార్యాలు చేస్తాడు. కాని కపటి ప్రదర్శనాబుద్ధితో ఉపద్రవం సృష్టించడానికి చేస్తాడు. కపటులు మస్జిద్ నిర్మించటం కూడా ఈ కోవకు చెందినదే. వారి కార్యం వారిని నరకంలో తీసుకుపోతుంది.

(114) ఇబ్రాహీము తన తండ్రి కొరకు చేసిన ప్రార్థన, అతను తన తండ్రికి చేసిన వాగ్దానం కారణంగా మాత్రమే. కాని అతని తండ్రి అల్లాహ్‌కు శత్రువని అతనికి స్పష్టమైనప్పుడు అతను అతని నుండి తప్పుకున్నాడు. యదార్థంగా ఇబ్రాహీము సున్నిత మనస్కుడు, సంయమనం కలవాడూను.

(115) ప్రజలకు రుజుమార్గం చూపిన తరువాత మళ్ళీ వారిని మార్గభ్రష్టత్వానికి గురిచెయ్యటం అల్లాహ్ విధానం కాదు. వారు దూరంగా ఉండవలసిన విషయాలను గురించి వారికి స్పష్టంగా తెలుపనంతవరకు. యదార్థం ఏమిటంటే అల్లాహ్ ప్రతి విషయం తెలిసినవాడు. (116) నిస్సందేహంగా భూమ్యాకాశాల సామ్రాజ్యం అల్లాహ్ అధీనంలోనే ఉంది. ఆయన చేతిలోనే జీవన్మరణాలు ఉన్నాయి. మిమ్మల్ని ఆయన నుండి కాపాడగల సహాయకుడూ, సంరక్షకుడూ ఎవడూ లేడు. (117) అల్లాహ్ ప్రవక్తనూ, కష్టకాలంలో ప్రవక్తకు తోడ్పడిన ముహాజిర్లనూ, అన్సారులనూ క్షమించాడు. వారిలో కొందరి హృదయాలు వక్రత్వం వైపునకు మొగ్గినప్పటికీ అల్లాహ్ వారిని క్షమించాడు. నిస్సందేహంగా ఆయన వారిపట్ల వాత్సల్యంతో, కరుణతో వ్యవహరించాడు. (118) ఇంకా వ్యవహారం వాయిదా వెయ్యబడిన ఆ ముగ్గురిని కూడా ఆయన క్షమించాడు. భూమి విశాలంగా ఉండి కూడా వారికి ఇరుకైపోయింది. వారి ప్రాణాలు వారికే భారమైపోయాయి. అల్లాహ్ కారుణ్యం తప్ప వేరే ఆశ్రయం ఏదీ లేదని వారు తెలుసుకున్నారు. అప్పుడు అల్లాహ్ దయతో వారి వైపు మరలాడు, వారు ఆయన వైపు మరలుతారని. నిస్సందేహంగా అల్లాహ్ మాత్రమే క్షమించేవాడూ, కరుణించే వాడూనూ.

وَمَا كَانَ اسْتِغْفَارُ اِبْرٰهِيْمَ لِاَبِيْهِ اِلَّا عَنْ مَّوْعِدَةٍ وَّعَدَهَآ اِيَّاهُ ۚ فَلَمَّا تَبَيَّنَ لَهٗٓ اَنَّهٗ عَدُوٌّ لِّلّٰهِ تَبَرَّاَ مِنْهُ ؕ اِنَّ اِبْرٰهِيْمَ لَاَوَّاهٌ حَلِيْمٌ ﴿114﴾

وَمَا كَانَ اللّٰهُ لِيُضِلَّ قَوْمًا ۢ بَعْدَ اِذْ هَدٰىهُمْ حَتّٰى يُبَيِّنَ لَهُمْ مَّا يَتَّقُوْنَ ؕ اِنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿115﴾

اِنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ يُحْيٖ وَيُمِيْتُ ؕ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿116﴾

لَقَدْ تَّابَ اللّٰهُ عَلَى النَّبِيِّ وَالْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ الَّذِيْنَ اتَّبَعُوْهُ فِيْ سَاعَةِ الْعُسْرَةِ مِنْ ۢ بَعْدِ مَا كَادَ يَزِيْغُ قُلُوْبُ فَرِيْقٍ مِّنْهُمْ ثُمَّ تَابَ عَلَيْهِمْ ؕ اِنَّهٗ بِهِمْ رَءُوْفٌ رَّحِيْمٌ ﴿117﴾

وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيْنَ خُلِّفُوْا ؕ حَتّٰٓى اِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ وَضَاقَتْ عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْٓا اَنْ لَّا مَلْجَاَ مِنَ اللّٰهِ اِلَّآ اِلَيْهِ ؕ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا ؕ اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ۠ ﴿118﴾

14 ع 8 3

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَكُوۡنُوۡا مَعَ الصّٰدِقِيۡنَ ﴿119﴾

(119) ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి, సత్యవంతులకు తోడ్పడండి.

مَا كَانَ لِاَهۡلِ الۡمَدِيۡنَةِ وَمَنۡ حَوۡلَهُمۡ مِّنَ الۡاَعۡرَابِ اَنۡ يَّتَخَلَّفُوۡا عَنۡ رَّسُوۡلِ اللّٰهِ وَلَا يَرۡغَبُوۡا بِاَنۡفُسِهِمۡ عَنۡ نَّفۡسِهٖ ؕ ذٰلِكَ بِاَنَّهُمۡ لَا يُصِيۡبُهُمۡ ظَمَاٌ وَّلَا نَصَبٌ وَّلَا مَخۡمَصَةٌ فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَلَا يَطَـُٔوۡنَ مَوۡطِئًا يَّغِيۡظُ الۡكُفَّارَ وَلَا يَنَالُوۡنَ مِنۡ عَدُوٍّ نَّيۡلًا اِلَّا كُتِبَ لَهُمۡ بِهٖ عَمَلٌ صَالِحٌ ؕ اِنَّ اللّٰهَ لَا يُضِيۡعُ اَجۡرَ الۡمُحۡسِنِيۡنَ ۙ ﴿120﴾

(120) మదీనా వాసులకూ, వారి చుట్టుప్రక్కల ఉండే పల్లెవాసులకూ అల్లాహ్ ప్రవక్తను వదలిపెట్టి, వెనుక ఉండిపోవడం, ఆయన్ని పట్టించుకోకుండా తమను గురించి మాత్రమే ఆలోచించటం ఎంతమాత్రం తగదు. ఎందుకంటే, అల్లాహ్ మార్గంలో వారు ఆకలి దప్పికలనూ, శారీరక శ్రమకు సంబంధించిన ఏ బాధను సహించినా, సత్య తిరస్కారులు సహించని మార్గంపై అడుగువేసినా ఏ శత్రువుకైనా వారు ప్రతీకారం చేస్తే దానికి బదులుగా వారి కొరకు ఒక సత్కార్యం వెంటనే వ్రాయబడుతుంది. నిస్సందేహంగా అల్లాహ్ సజ్జనుల ప్రతిఫలాన్ని వృధాచేయడు.

وَلَا يُنۡفِقُوۡنَ نَفَقَةً صَغِيۡرَةً وَّلَا كَبِيۡرَةً وَّلَا يَقۡطَعُوۡنَ وَادِيًا اِلَّا كُتِبَ لَهُمۡ لِيَجۡزِيَهُمُ اللّٰهُ اَحۡسَنَ مَا كَانُوۡا يَعۡمَلُوۡنَ ﴿121﴾

(121) ఇదేవిధంగా వారు ఏ మాత్రం ఖర్చు చేసినా, వారు లోయను దాటినా అది వారికొరకు తప్పకుండా వ్రాయబడుతుంది. అల్లాహ్ వారు చేసిందానికన్నా మంచి ప్రతిఫలాన్ని వారికి ప్రసాదించటానికి.

وَمَا كَانَ الۡمُؤۡمِنُوۡنَ لِيَنۡفِرُوۡا كَآفَّةً ؕ فَلَوۡلَا نَفَرَ مِنۡ كُلِّ فِرۡقَةٍ مِّنۡهُمۡ طَآٮِٕفَةٌ لِّيَتَفَقَّهُوۡا فِى الدِّيۡنِ وَلِيُنۡذِرُوۡا قَوۡمَهُمۡ اِذَا رَجَعُوۡۤا اِلَيۡهِمۡ لَعَلَّهُمۡ يَحۡذَرُوۡنَ ﴿122﴾ 15 ع 4 4

(122) విశ్వాసులు అందరూ కలసి బయలుదేరవలసిన అవసరం లేదు. కాని వారిలోని ప్రతి వర్గం నుండి కొందరు బయలుదేరి, ధర్మావగాహనను పెంపొందించుకుని తిరిగి వెళ్ళి తమ ప్రాంతాలలో ప్రజలకు హెచ్చరించటం ఎందుకు జరగలేదు? ఫలితంగా వారు చెడు కార్యాలకు దూరంగా ఉండేవారు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا قَاتِلُوا الَّذِيۡنَ يَلُوۡنَكُمۡ مِّنَ الۡكُفَّارِ وَلۡيَجِدُوۡا فِيۡكُمۡ غِلۡظَةً ؕ وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ مَعَ الۡمُتَّقِيۡنَ ﴿123﴾

(123) ఓ విశ్వాసులారా! మీకు దగ్గరగా ఉన్న సత్య తిరస్కారులతో పోరాడండి. మీలో ఉన్న కాఠిన్యాన్ని వారు చవిచూడాలి. భయభక్తులు కల వారితో అల్లాహ్ ఉంటాడని తెలుసుకోండి.

وَإِذَا مَا أُنزِلَتْ سُورَةٌ فَمِنْهُم مَّن يَقُولُ أَيُّكُمْ
زَادَتْهُ هَٰذِهِ إِيمَانًا ۚ فَأَمَّا الَّذِينَ آمَنُوا
فَزَادَتْهُمْ إِيمَانًا وَهُمْ يَسْتَبْشِرُونَ ﴿124﴾

(124) ఏదైనా సూరా అవతరించినప్పుడల్లా వారిలోని కొందరు ఇలా అడుగుతారు : “మీలో ఎవరి విశ్వాసం దీనివల్ల పెరిగిందో చెప్పండి? విశ్వసించిన వారి విశ్వాసాన్ని వాస్తవంగా పెంచింది. దానికి వారు సంతోషిస్తున్నారు.

وَأَمَّا الَّذِينَ فِي قُلُوبِهِم مَّرَضٌ فَزَادَتْهُمْ رِجْسًا
إِلَىٰ رِجْسِهِمْ وَمَاتُوا وَهُمْ كَافِرُونَ ﴿125﴾

(125) అయితే రోగం ఉన్న హృదయాలు గలవారి పూర్వపు మాలిన్యానికి మరింత మాలిన్యాన్ని చేర్చింది. వారు తిరస్కార స్థితిలోనే మరణించారు.

أَوَلَا يَرَوْنَ أَنَّهُمْ يُفْتَنُونَ فِي كُلِّ عَامٍ مَّرَّةً أَوْ
مَرَّتَيْنِ ثُمَّ لَا يَتُوبُونَ وَلَا هُمْ يَذَّكَّرُونَ ﴿126﴾

(126) ప్రతి సంవత్సరం తాము ఒకటీ రెండు సార్లు పరీక్షకు గురికావటాన్ని వారు చూడటం లేదా? దీని తరువాత కూడా వారు పశ్చాతాపపడటం లేదు, గుణపాఠాన్నీ నేర్చు కోవటం లేదు.

وَإِذَا مَا أُنزِلَتْ سُورَةٌ نَّظَرَ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ ۖ
هَلْ يَرَاكُم مِّنْ أَحَدٍ ثُمَّ انصَرَفُوا ۚ صَرَفَ اللَّهُ
قُلُوبَهُم بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿127﴾

(127) ఏదైనా సూరా అవతరించినపుడు వారు పరస్పరం చూసుకుంటారు – ఎవరైనా మిమ్మల్ని చూడటం లేదుకదా అని. తరువాత మెల్లగా అక్కడ్నుంచి జారుకుంటారు. అల్లాహ్ వారి హృదయాలను మళ్ళించాడు, ఎందుకంటే వారు బుద్ధిహీనులు.

لَقَدْ جَاءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ عَلَيْهِ
مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِالْمُؤْمِنِينَ رَءُوفٌ
رَّحِيمٌ ﴿128﴾

(128) వాస్తవంగా మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చాడు. ఆయన స్వయంగా మీలోనివాడే. మీరు నష్టానికి గురికావటం ఆయనకు కష్టం కలిగిస్తుంది. ఆయన మీ సాఫల్యాన్ని తీవ్రంగా కాంక్షించేవాడు, విశ్వాసుల పట్ల ఆయన వాత్సల్యం, కరుణగలవాడు.

فَإِن تَوَلَّوْا فَقُلْ حَسْبِيَ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ
عَلَيْهِ تَوَكَّلْتُ ۖ وَهُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿129﴾ 16 ع 7 5

(129) ఒకవేళ వారు నీకు విముఖులైతే, ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : “నాకు అల్లాహ్‌యే చాలు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవ్వరూ లేడు. ఆయన్నే నేను నమ్ముకున్నాను. ఆయన మహా సింహాసనానికి ప్రభువు.”

111 – 129 ఆయత్‌ల వివరణ :

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో కపటులు ముస్లిములను నష్టపరచటానికి, వారిలో విభేదాలు సృష్టించటానికి నిర్మించిన ఒక మసీదు గురించి వివరించబడింది. ఈ వాక్యాల్లో అల్లాహ్ మార్గంలో ధనప్రాణాలకు తెగించి పోరాడిన వారి గురించి ప్రస్తావించబడింది. సోమరితనంతో, అలసత్వంతో యుద్ధంలో పాల్గొనని ముగ్గురు సహాబాలు పశ్చాత్తాపం చెంది అల్లాహ్‌ను క్షమించమని వేడుకున్నారు. అల్లాహ్ వారిని క్షమించాడు.

111 : ఈ వాక్యంలో విశ్వాసాన్ని గురించి విశదపరచటం జరిగింది. అల్లాహ్‌ను విశ్వసించిన వారు తమ వద్ద ఉన్నదంతా అల్లాహ్‌కు అమ్మివేసారు. వారివద్ద ఏమీ మిగలలేదు. దానికి ప్రతిఫలంగా అల్లాహ్ వారికి స్వర్గం ప్రసాదించాడు. అంటే ఈ వ్యాపారం అల్లాహ్ మరియు దాసుల మధ్య జరిగింది. ఈ వ్యాపారం అల్లాహ్ తరఫు నుండి చేయబడింది. ఇక్కడ “అల్లాహ్ విశ్వాసుల నుండి కొనుక్కున్నాడు, ఆయన కొన్నదీ అతని సొత్తే, ఇవ్వనున్నది అతని సొత్తే ఇతరులది ఎంతమాత్రం కాదు.

112 : ఈ వాక్యంలో ముఖ్యాంశం ప్రస్తావించబడింది. ఇంకా ఇక్కడ సత్య విశ్వాసుల గుణాలు, వారి స్థానాలు పేర్కొనబడ్డాయి. వీరు పశ్చాత్తాపం చెందుతారు. అల్లాహ్ వైపు మరలుతారు, తమ తప్పులపై, పొరపాట్లపై సిగ్గుతో కుమిలిపోతారు. వీరు ఎలాంటి ప్రార్థన అయినా కేవలం దైవప్రీతి కొరకే చేస్తారు.

విధించబడిన ప్రార్థనా పద్ధతులు, సమయాలు మొదలైన వాటిని నిర్మలమైన మనస్సుతో శ్రద్ధాభక్తులతో పాటించాలి. మానవుని ఆలోచనలు అతని కార్యాలు, వ్యవహారాలు దైవాదేశాలకు అనుగుణంగా ఉండాలి. విశ్వాసులు తమ ఆలోచనల, మాటల, చేతల ద్వారా అల్లాహ్‌ను స్తుతిస్తారు. దేవుని సృష్టితాలను గురించి ఆలోచిస్తారు.

గుణపాఠం నేర్చుకోవటానికి, విశ్వాసులు అల్లాహ్ మార్గంలో సంచరిస్తారు. విద్యార్జన కొరకు ప్రయాణం చేస్తారు. అల్లాహ్ మార్గంలో కృషి చేస్తారు. దైవగృహం కాబతుల్లాహ్ దర్శనం కోసం కష్టనష్టాలను భరించి ప్రయాణం చేస్తారు.

అల్లాహ్ సన్నిధిలో తలవంచి రుకూ చేసేవారు, సజ్దాచేసేవారు. ఎన్నడూ అలసట చెందరు, ఇదే పరిస్థితి వారి శరీరంపై, వారి హృదయాలపై, వారినోటిపై ఉంటుంది.

విశ్వాసులు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడును నిర్మూలిస్తారు. కేవలం తమను తాము మాత్రమే సరిదిద్దుకోరు. ఇతరులను కూడా సంస్కరిస్తారు. ఇంకా ప్రపంచంలో సత్యాన్ని స్థాపించడం, న్యాయాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావిస్తారు.

విశ్వాసులు అల్లాహ్ ఆజ్ఞలకు లోబడి ఉంటారు. అల్లాహ్ హద్దులను ఉల్లంఘించరు, హద్దులు మీరి ప్రవర్తించరు. ఖుర్‌ఆన్ విధులను, హక్కులను అవి ఒక వ్యక్తిగతమైనవైనా లేక సామూహికమైనవైనా ఏ రంగానికి చెందినవైనా సరే, అల్లాహ్ హద్దులుగా పరిగణిస్తారు.

హద్దులన్నీ నిర్ణయించబడి ఉన్నాయి. వాటిని ఉల్లంఘించటం అంటే మానవుడు తనను తాను నాశనం చేసుకోవటమే. ఇవి ఏడు గుణాలు క్రమంగా విశదీకరించబడ్డాయి. ఇవన్నీ విశ్వాసం విధులుగానే పరిగణించబడతాయి. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

113 : ఈ సూక్తికి వ్యాఖ్యానం బుఖారీలో ఇలా ఉంది – “ప్రవక్త (స) పినతండ్రి అబూతాలిబ్‌కు అంతిమ సమయం వచ్చినపుడు ప్రవక్త (స) ఇలా అన్నారు – “చిన్నాన్న! ‘లా ఇలాహ ఇల్లల్లాహు’ అని పలకండి. నేను మీ గురించి అల్లాహ్‌కు విన్నవించుకుంటాను. అప్పుడు అబూజహల్, అబ్దుల్లాహ్ బిన్ ఉమయ్యహ్, “ఓ అబూతాలిబ్! నీవు అబ్దుల్ ముత్తలిబ్ మతాన్ని విడిచి పెడుతున్నావా?” అని అన్నారు. చివరికి అవిశ్వాస స్థితిలోనే ఆయన మరణించారు.

https://teluguislam.net/quran/

అప్పుడు ప్రవక్త (స) "నన్ను అల్లాహ్ వారించేవరకు నేను ఆయన కోసం క్షమాపణ కోరుతూనే ఉంటాను" అని అన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఇందులో అవిశ్వాసుల కొరకు క్షమాపణ కోరుట, ప్రార్థించుట నిషేధించబడింది. (సహీహ్ బుఖారీ–హ.నెం.4307, కితాబుత్తఫ్సీర్).

117 : తబూక్ యుద్ధ సందర్భంగా విశ్వాసుల వల్ల జరిగిన పొరపాట్లను గురించి దీనికి ముందు వాక్యంలో హెచ్చరించబడింది. కాని వారు పొరపాట్లు చేసిన తరువాత తమ తప్పులను తెలుసుకొని క్షమాపణ కోరారు. అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించి, వారికి శుభవార్త తెలియజేసి, అంతకు ముందు చేసిన పొరపాట్లను కూడా క్షమించబడ్డాయని ప్రకటించాడు, తబూక్ యుద్ధ సమయంలో ప్రవక్త (స) వల్ల ఒక పొరపాటు జరిగింది. దాన్ని గురించి 43వ వాక్యంలో ప్రస్తావించబడింది. అదేమిటంటే కొందరు శక్తిసామర్థ్యాలు ఉండి కూడా యుద్ధంలో పాల్గొనకుండా ఉండేందుకు అనుమతి కోరారు. విశాల హృదయులైన ప్రవక్త (స) దయ తలచి అనుమతి ఇచ్చివేసారు. ఇది ఒక సాధారణ పొరపాటు. అల్లాహ్ అన్సార్లు, ముహాజిర్లను కరుణించినప్పుడు ముందు తన ప్రవక్తకు కరుణానుగ్రహాలను ప్రసాదించాడు.

గడ్డు పరిస్థితి అంటే తబూక్ యుద్ధం. ఎందుకంటే ఇందులో 700 కిలోమీటర్లు ప్రయాణం, అంతులేని ఉష్ణోగ్రత, అన్నపానీయాలు, వాహనాల కొరత, ఇంకా యుద్ధం మహాబలవంతమైన రోము సైన్యంతో. ఇలాంటి పరిస్థితుల్లో ప్రవక్త (స)కు తోడ్పడిన వారు ఈ కఠిన పరీక్షలో నెగ్గారు. మదీనా తిరిగి రాగానే దైవకరుణ వారికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంది. వాళ్ళ వల్ల జరిగిన తప్పులను క్షమించటం జరిగింది. ఇంకా వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ఈ కఠిన పరీక్షలో కొందరు విశ్వాసులు బలహీనతకు గురయ్యే ప్రమాదం కూడ రానే వచ్చింది. కాని వారి నిజాయితీ వారి బలహీనతపై ప్రాబల్యం వహించింది. ఎట్టకేలకు అల్లాహ్ వారిని క్షమించాడు.

118 : వీరు 1. కఅబ్ బిన్ మాలిక్, 2. మురార బిన్ రబీ, 3. హిలాల్ బిన్ ఉమయ్యాహ్ మొదలైన వారు. వీరు సత్య విశ్వాసులు. కాని కించిత్ అశ్రద్ధవల్ల తబూక్ యుద్ధంలో పాల్గొనలేకపోయారు. 106వ వాక్యంలో ప్రస్తావించినట్లు వీరి వ్యవహారం వాయిదా వేయబడింది. ఈ వాక్యంలో వారి పశ్చాత్తాపం స్వీకరించబడిందనే శుభవార్త ఇచ్చింది.

కాబ్ బిన్ మాలిక్ ఆ ముగ్గురిలో ఒకరు. వీరి వృత్తాంతం బుఖారీ మరియు ఇతర హదీసు గ్రంథాలలో క్లుప్తంగా ఉంది. మేమిక్కడ దీన్ని మరింత సంక్షిప్తంగా తెలియపరుస్తున్నాము. ఈ ముగ్గురూ అశ్రద్ధగా వ్యవహరించారు. ఎలాంటి కారణం లేకపోయినప్పటికీ తబూక్ యుద్ధంలో వీరు పాల్గొనలేదు. ప్రవక్త (స) తబూక్ సంగ్రామం నుండి తిరిగివచ్చిన తర్వాత వెనుక ఉండిపోయిన వారందరూ సాకులు, కారణాలు తెలియజేసారు. కాని కఅబ్ బిన్ మాలిక్ వచ్చి వాస్తవం అంతా తెలియజేసారు. అప్పుడు ప్రవక్త (స) "నీవు సత్యం పలికావు. వెళ్ళు అల్లాహ్ తీర్పు వచ్చేవరకు వేచి ఉండు" అని అన్నారు. కఅబ్ (ర) ఇలా అంటున్నారు – "నేను వెళ్ళిపోయాను. ఆ తరువాత నాకు తెలిసింది, బద్ర్ యుద్ధంలో పాల్గొన్న మురార బిన్ రబీ, హిలాల్ బిన్ ఉమయ్యాహ్‌ల వ్యవహారం కూడా నాలాంటిదే అని. వాళ్ళిద్దరూ తమ ఇళ్ళల్లో కూర్చొని ఏడుస్తున్నారని కూడా తెలిసింది. నేను ఇంటి నుండి బయటికి వెళ్ళేవాడ్ని. అయితే ప్రవక్త (స) ముస్లిములకు మా ముగ్గురితో ఎవరూ మాట్లాడవద్దని ఆదేశించారు. అందువల్ల మాతో ఎవరూ మాట్లాడేవారు కారు. ఒకసారి నేను బజారుగుండా వెళ్తున్నాను. గస్సాన్ రాజు వద్దనుండి ఒక వ్యక్తి ఒక ఉత్తరం తీసుకొని వచ్చాడు. అందులో ఇలా వ్రాసి ఉంది – "మీ సహచరుడు మీ పట్ల అన్యాయంగా ప్రవర్తించాడు, ఒకవేళ మీరు మా వద్దకు వస్తే మేము మిమ్మల్ని ఆదరిస్తాము." కఅబ్ (ర) ఇలా అంటున్నారు : నేను ఆ ఉత్తరాన్ని చదివాను.

ఇదీ ఒక పరీక్షయే అని భావించి ఆ ఉత్తరాన్ని పొయ్యిలో విసిరివేసాను. నలభై రోజులు గడిచిన తర్వాత ప్రవక్త (స) భార్యకూ దూరంగా ఉండు అని నన్ను ఆదేశించారు. పుట్టింటికి వెళ్ళిపొమ్మని, అల్లాహ్ తీర్పు వచ్చేవరకు

అక్కడే ఉండమని నేను నా భార్యతో అన్నాను. 50 రోజులు గడిచిపోయాయి. జీవించడం కష్టం అయిపోయింది. అకస్మాత్తుగా ఒక వ్యక్తి కేక వినబడింది. నా పశ్చాత్తాపం స్వీకరించబడిందనే శుభవార్త ఇవ్వడానికి ప్రజలు చేరుకున్నారు. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి సలామ్ చేసాను. ప్రవక్త (స) ముఖవర్చస్సు ప్రకాశవంతంగా మెరవసాగింది. ప్రవక్త (స) నాకు శుభవార్తనిస్తూ నీ జీవితంలో ఈ దినం చాలా గొప్పది అని అన్నారు. నా పశ్చాత్తాపం స్వీకరించబడిందనే సంతోషంలో నేను నా ధనాన్ని అల్లాహ్ మార్గంలో దానం చేస్తాను అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) "కొంత నీ కోసం ఉంచుకో" అని అన్నారు. ఖైబర్‌లో లభించింది నేను ఉంచుకుంటాను. నేను సత్యం పలకడం వల్ల నా పశ్చాత్తాపం స్వీకరించబడింది. నా పశ్చాత్తాపంలో నేను బ్రతికున్నంత కాలం సత్యమే పలుకుతాను, అనేది కూడా చేరి ఉంది. (సహీహ్ బుఖారీ – హ.నెం.4066)

ఈ ముగ్గురి వ్యవహారం – వీరితో మాట్లాడవద్దని ఆదేశించటం, ఇవన్నీ ఒక ప్రత్యేక సందర్భంలో జరిగాయి. ఇవన్నీ అల్లాహ్ సూచనల మేరకు జరిగాయి. ఎందుకంటే ప్రతి ఒక్కరిలో బలహీనతలు ఉంటాయి. ఎవరైనా నేరం చేస్తే దానికి తగిన శిక్ష కూడా పడుతుంది. సలామ్‌కు సమాధానం ఇవ్వకపోవడం ఎలాంటి సందర్భంలోనూ జరగలేదు. అందువల్ల ఇది ఒక ప్రత్యేక సంఘటనగా మనం గుర్తించాలి. (దావతుల్ ఖుర్‌ఆన్)

121 : ఒక వ్యక్తి ఏ విధంగానయినా దేన్ని ఖర్చుచేసినా సరే అతనికి తప్పకుండా ప్రతిఫలం లభిస్తుంది. అంటే సత్కార్యానికి తగిన ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది. ఈ వాక్యం ద్వారా ఉస్మాన్ (రజి) చాలా లాభం పొందారు. ఎందుకంటే తబూక్ యుద్ధ సందర్భంగా ఆయన చాలా పెద్ద మొత్తాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసారు. ప్రవక్త (స) తబూక్ యుద్ధానికి వెళ్ళే ముందు ప్రసంగం చేసారు. అందులో ముస్లిములను యుద్ధానికి ప్రోత్సహించారు. హ్రజ్రత్ ఉస్మాన్ (ర) 100 ఒంటెలతో పాటు వాటిపై వస్తువులకు నేను బాధ్యుణ్ణి అని అన్నారు. ప్రవక్త (స) మెంబరుపై నుండి ఒక మెట్టు క్రిందికి దిగి అల్లాహ్ మార్గంలో ధనం ఖర్చు చేయాలని ప్రోత్సహించారు. మళ్ళీ ఉస్మాన్ (ర) 100 ఒంటెలతో పాటు వాటిపై వస్తువుల బాధ్యత నాది అని ప్రకటించారు. అప్పుడు ప్రవక్త (స) సంతోషించి తన చేతిని ఊపుతూ, "నేటి తరువాత ఒకవేళ ఉస్మాన్ ఏ సత్కార్యం చేయకపోయినా, అతనికి ఈ సత్కార్యమే చాలు" అని అన్నారు. అబ్దుల్లాహ్ బిన్ ఇమామ్ అహ్మద్ (రహ్మ) ఇలా అన్నారు : ఈ సందర్భంగా ఉస్మాన్ (ర) 1000 అష్రఫీలు కూడా తెచ్చి ప్రవక్త(స) ఒడిలో వేసారు. ప్రవక్త (స) వాటిని అటు ఇటూ చేస్తున్నారు. ఇంకా ఇలా అన్నారు, "నేటి తరువాత ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)కు ఏ కార్యము కూడా హాని కలిగించదు." ప్రవక్త (స) వాటిని ఆ యుద్ధంలోనే ఖర్చు చేసారు. ఇంకా ఇలా అన్నారు. యుద్ధవీరులు ఏవిధంగా ప్రయాణం చేస్తున్నారో ఆ విధంగానే వారికొరకు ప్రతిఫలం లిఖించబడుతుంది."

ముజాహిద్ ఏ విధంగా అల్లాహ్ మార్గంలో ప్రయాణించి తన ఇంటికి దూరం అవుతారో అదేవిధంగా అల్లాహ్‌కు చేరువవుతాడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

122 : మదీనా పట్టణానికి దూరంగా ఉన్నవారికి ప్రవక్త సమావేశాలలో పాల్గొనటం కష్టంగా ఉండేది. విద్య, శిక్షణ మొదలైన విషయాల్లో సమస్యలు తలెత్తుతూ ఉండేవి. ఒకవైపు ఇస్లాం పరిధి విశాలంగా తయారవుతూ వస్తుంది. ఇంకో వైపు విద్యాజ్ఞానాలు లేని నామమాత్రపు ముస్లిముల సంఖ్య అధికమవుతూ వస్తుంది. ఈ సమస్యలకు పరిష్కారమే ఈ వాక్యంలో తెలియపర్చబడింది.

అందరూ వచ్చి విద్య నభ్యసించడం సాధ్యం కాదు. అందువల్ల ప్రతి వర్గానికి చెందిన కొంతమంది వచ్చి విద్య నభ్యసించి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్ళి ఇతరులకు నేర్పగలరు. ఫలితంగా దైవ అవిధేయత, దైవాజ్ఞోల్లంఘనకు దూరంగా ఉండగలరు.

దీనిద్వారా లభించే మార్గదర్శక సూత్రాలు :

https://teluguislam.net/quran/

1. ధార్మిక విద్యకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ధర్మజ్ఞానం లేనివారు సరైన ఇస్లామీయ జీవితాన్ని అవలంబించలేరు. స్థిరంగా ఉండలేరు. ధర్మ జ్ఞానం లేకపోతే పాపాలకు, అవిశ్వాసానికి, కాపట్యానికి దారి తెరచుకుంటుంది. ఈ కారణంగా ముస్లిములు ధర్మజ్ఞాన వ్యాప్తికి, ధర్మావగాహనకు, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సందేశ ప్రచారానికి శక్తి మేరకు కృషిచేయాలి.

(2) ధర్మజ్ఞాన వ్యాప్తికి పరిస్థితులను బట్టి అనేకమార్గాలు అవలంబించవచ్చును. అందులో ఒకటి విద్యాబోధన, శిక్షణ కొరకు కేంద్రాలు స్థాపించాలి. అక్కడ వివిధ ప్రాంతాలకు చెందినవారు విద్యనభ్యసించాలి. ఆ తరువాత తమ ప్రాంతాలకు వెళ్ళి సామాన్య ప్రజలకు ధర్మజ్ఞానం బోధించాలి. ప్రస్తుత కాలంలో ఈ బాధ్యత ప్రాంతీయ ప్రాతిపదికన సాధ్యమవుతుంది. ఉదాహరణకు : మసీదుల్లో ఖుర్ఆన్, హదీస్ బోధనల పరంపర, సమావేశాలు, సభలు, విద్యాలయాలు మొదలైనవి.

123 : ఈ వాక్యంలో అల్లాహ్ ముందు మదీనాకు దగ్గరగా ఉన్న అవిశ్వాసులతో యుద్ధం చేయమని, వారు ఇస్లాం స్వీకరించిన తరువాత ఇంకా ముందుకు పోయి, వారి తరువాత ఉన్న వారితో యుద్ధం చేయమని ఆదేశించాడు. ప్రవక్త (స) చివరి కాలంలోనే అరబ్ ప్రాంతం నుండి విగ్రహారాధన అదృశ్యమైపోయింది. గ్రంథ ప్రజలలో సందేశ ప్రచార నిమిత్తం తబూక్ వరకు వెళ్ళడం జరిగింది. అక్కడ ఇరవై రోజులు ఉండి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ యుద్ధం వల్ల ఇస్లాంకు అనేక లాభాలు కలిగాయి. వాటిని పైన పేర్కొనడం జరిగింది. ప్రవక్త (స) మరణానంతరం ఖలీఫాలు తమ కాలాలలో ఈ పరంపరను కొనసాగించారు. జోర్డాన్, సిరియా, ఇరాఖ్, ఈరాన్ ఇస్లాం అధీనంలోనికి వచ్చేసాయి.

ఇస్లాం పతాకం అన్ని వైపులా రెప రెప లాడింది. ఈ విధంగా ధనసంపదలు కూడా ప్రసాదించబడ్డాయి.

వాక్యం చివరిలో అల్లాహ్ అవిశ్వాసులకు వ్యతిరేకంగా పోరాడమని కఠినంగా ప్రవర్తించమని, లేకపోతే విపత్కర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించాడు. ముస్లిం సాటి ముస్లింతో మృదువుగా వ్యవహరిస్తాడు. అవిశ్వాసులతో కఠినంగా వ్యవహరిస్తాడు. అల్లాహ్(త) అనేక వాక్యాల్లో దీని గురించే హెచ్చరించాడు.

126 : ఈ వాక్యంలో కపటులనుద్దేశించబడి ఉంది. కాని దీని ఆదేశం అందరికీ వర్తిస్తుంది. ఒక వ్యక్తి జీవితమైనా, ఒక సంఘం జీవితమైనా, వినాశనం వెనుక ఆలోచిస్తే వారి వినాశనం వారిపై అకస్మాత్తుగా వచ్చిపడలేదు. చాలా కాలంగా వారిపై తిరుగుతూ ఉండేది. కాని వారిపై పడలేదు. తన రాక గురించి సూచనలు పంపిస్తూ ఉంది. కాని ఈ హెచ్చరికలన్నీ వ్యర్థమైన తర్వాత అప్పటికీ వారు తమ పాపకార్యాల నుండి ప్రక్కకు తొలగకపోతే అప్పుడు అది వారిపై వచ్చిపడింది. ఎందుకంటే ఇదే వారి చావు. ఎవరయినా చావు నుండి తప్పించుకోవడానికి ఎంతమాత్రం సాధ్యం కాదు.

అల్లాహ్ యొక్క ఆదేశాలు కూడా భౌతిక ఆదేశాల్లాంటివే. అనారోగ్యంలో సత్యం పాటించకపోతే వెంటనే చనిపోరు. కాని చావు సూచనలు మొదలవుతాయి. వెంటనే జాగ్రత్త పడితే చావు ప్రయాణం ఆగిపోతుంది. ఇదేవాధంగా వ్యక్తుల, సంఘాల పట్ల ప్రవర్తించటం జరుగుతుంది. అదృష్టం మరియు దురదృష్టం ఇలాంటివే. గుణపాఠాన్ని నేర్చుకున్నవారు తప్పించుకుంటారు. అహంకారంగా ప్రవర్తించిన వారు నాశనమౌతారు. ఈ వాస్తవాన్నే ఖుర్ఆన్ అనేకచోట్ల వివరంగా తెలియపర్చింది.

128 : ప్రవక్త (స)ను అవతరింపజేయడం ముస్లిం సమాజంపై అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహం. ఈ సూరాలో ఈ విషయమే ప్రధానాంశంగా ప్రస్తావించబడింది. అల్లాహ్ అరబ్ జాతులన్నింటినీ ఉద్దేశించి తన సందేశ ప్రచారం కొరకు మీపై దయచేసి మీ నుంచే, మీ భాష మాట్లాడే ఒక వ్యక్తిని ఎన్నుకున్నాడు. ప్రవక్త (స)కు అరబ్ వంశాలన్నింటితో సంబంధం ఉండేదని ఇబ్నె అబ్బాస్ (ర) చెప్పారు.